www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శుక్రవారం
29-11-2024
సంపుటి : 01 | సంచిక : 207 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్






# ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన కేసీఆర్

- ఆప్యాయంగా ఆలింగనం
- వాహనం వద్దకు వచ్చి వీడ్కోలు



**విశ్వంభర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ సీనియర్ నేత, తెలంగాణ భవన్ ఇంఛార్జి ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు.. ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి దంపతులకు గురువారం శాలువాకప్పి గౌరవప్రదంగా సన్మానించారు. అనంతరం ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత మర్యాదపూర్వకంగా శ్రీనివాస్ రెడ్డి వాహనం వద్దకు కేసీఆర్ వచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు.

**తెలంగాణ ప్రజల హృదయాల్లో కేసీఆర్ స్థానం శాశ్వతం : ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి**

ఇదినాకు జరిగిన సత్కారమే కాదు.. నాలాంటి ఎందరో తెలంగాణ వాదులకు జరిగిన సత్కారమని ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తనను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ జాతిని మేల్కొల్పిన ఉద్యమ రథ సారథి, తెలంగాణ ప్రగతి ప్రదాత కేసీఆర్ అని ఆయన కొనియాడారు. కేసీఆర్ వద్ద 25 ఏళ్ల పాటు పనిచేయడం తన అదృష్టమని.. తనకు దక్కిన గొప్ప అవకాశమని తెలిపారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం రాకపోయేదని అన్నారు. తెలంగాణ కోసమే కేసీఆర్ జీవితం అర్పితం చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ మాదిరి తన ప్రజల పట్ల అంతగా నెనరున్న జననేత మరెక్కడా కానరాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల హృదయాల్లో కేసీఆర్ స్థానం శాశ్వతంగా ఉండిపోతుందని చెప్పారు.

ప్రేమతో మీ కేసీఆర్.. (విత్ లవ్ ఫ్రమ్ కేసీఆర్) అని నాకు వేసిన లాకెట్.. నాలాంటి తెలంగాణ వాదులందరికీ వేసిందిగా భావిస్తున్నానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన తనకు అమెరికా వెళ్లడం తప్పనిసరిగా మారిందని అన్నారు. తెలంగాణ గడ్డను వదిలి వెళ్తున్నందుకు చాలా బాధగా ఉందని, కానీ తప్పని పరిస్థితి అని చెప్పుకొచ్చారు. తెలంగాణ వాదులందరి తరపున కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అడ్డు తెరలు లేని ఆత్మీయతకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన నేత కేసీఆర్ అని కొనియాడారు.





తెలంగాణ ఉద్యమ సహచరుడు, మిత్రుడు పీచర వెంకటేశ్వర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం పీఅండ్‌టీ కాలని చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. కాచం సత్యనారాయణ, శ్రీకాంత్, కోతి నర్సిరెడ్డి, ఉప్పల శ్రవణ్‌కుమార్, గోవర్ధన్, మల్లేశ్, వెంకటేశ్, సురేశ్, కూర రమేశ్, ఇరుగు శ్రీధర్, బూర్గు ప్రవీణ్, కృష్ణ, నాగరాజు తదితరులు.

- విశ్వంభర, హైదరాబాద్

## పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు.. ఇంటర్నల్ మార్కులు రద్దు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో పదో తరగతి మార్కుల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 202425 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇకపై విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్‌లెట్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.




# దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

*** ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ**



**విశ్వంభర, సరూర్ నగర్:** శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మహేశ్వరం నియోజకవర్గం బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష పూనుకున్న రోజు సందర్భంగా "దీక్షా దివస్" కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమ్మద్ అలీ, రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లాలో గల శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు తో కలిసి పాల్గొంటారని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో గల అన్ని మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కేంద్రాలలో బీ ఆర్ ఎస్ జండా ఎగురవేసే కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగు దీక్షా దివస్ కార్యక్రమానికి సమయానికి హాజరు కావాలి అని కోరారు. నియోజకవర్గం పరిధిలోగల పార్టీ ప్రజా ప్రతినిధులు, ప్రతి గ్రామం, మున్సిపాలిటీ, కార్పొరేషన్ డివిజన్ ల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కానికి చర్యలు

**విశ్వంభర, హైదరాబాద్:** ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో పరిష్కారం కావాల్సిన ధరణి సమస్యల కోసం సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సర్క్యులర్ జారీ చేశారు. ధరణి కమిటీ సూచనల మేరకు మార్గదర్శకాలను జారీ చేసినట్లు భూపరిపాలన విభాగం చీఫ్ కమిషనర్ వెల్లడించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సీసీఎల్ఏ ఇచ్చిన సర్క్యులర్‌కు లోబడి ఈ సమస్యలను పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ స్థాయిలో మ్యూటేషన్, పట్టాదార్ పాస్ బుక్స్, నాలా కన్వర్షన్, పట్టాదారు పాస్ పుస్తకంలో సవరణలు తదితరాలు ఉన్నట్లు వివరించారు. అందులో పట్టాదారు పాస్ పుస్తకంలో పేరు మార్చేటప్పుడు కచ్చితంగా మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ఇలా : తహసీల్దార్ దరఖాస్తులను పరిశీలన చేసి ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అదేవిధంగా ఎమ్మార్వో దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అదనపు కలెక్టర్‌కు ఆర్డీవో అప్‌లోడ్ చేయాలని సూచించారు. తహసీల్దార్, ఆర్డీవోల పరిశీలన తరువాత తనకు వచ్చిన దరఖాస్తులను సంపూర్ణంగా పరిశీలించి ఆమోదం తెలియచేయడంకాని, తిరస్కరించడం కానీ చేయాలని స్పష్టం చేశారు.

అయితే దరఖాస్తు తిరస్కరణ చేసినట్లయితే ఏ కారణం చేత చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. ఆర్డీవో స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలకు సంబంధించిన పెండింగ్ నాలా, డిజిటల్ సైన్ తదితర వాటిని పరిష్కారం చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సర్క్యులర్‌లో అధికారులకు సూచించారు.

## ప్రభుత్వ సర్వేలో వివరాలు నమోదు చేయించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి



*** సర్వే పురోగతిపై ఆరా**
*** త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**

**విశ్వంభర, హైదరాబాద్ :** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**నాగార్జున కేసులో**

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు

**డిసెంబరు 12న కోర్టుకు హాజరుకావాలని ఆదేశం**



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. టాలీవుడ్ హీరో నాగార్జున వేసిన పరువునష్టం కేసులో మంత్రి సురేఖకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసు విచారణను నాంపల్లి కోర్టు డిసెంబర్ 12వ తేదీకి వాయిదా వేసింది. డిసెంబర్ 12న జరిగే విచారణకు హాజరు కావాలని మంత్రి సురేఖను కోర్టు ఆదేశించింది.

అసలు ఏం జరిగిందంటే..?

అక్కినేని నాగార్జున ఫ్యామిలీపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ అగ్ర నటి సమంతతో పాటు, అక్కినేని కుటుంబంపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సినీ ఇండస్ట్రీలో దూమారం రేపాయి. ఈ వ్యాఖ్యలకు గాను హీరో అక్కినేని నాగార్జున పరువునష్టం దావా వేశారు. తన కుటుంబ పరువుకు భంగం కలిగించారని.. తమ కుంటుంబ సభ్యుల గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బ తీసేలా ఆమె వ్యాఖ్యలు చేశారంటూ పిటిషన్ దాఖలు చేశారు. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి కోర్టును ఆశ్రయించారు.

## మరిన్ని ఆలయాలకు ధూప,దీప నైవేద్య నిధులు

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**తిరుమల :** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గతంలో సామాన్య భక్తులకు అనేక ఇబ్బందులు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు.

గతంలో తిరుమలలో ఎన్నో వివాదాలు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా టీటీడీ పాలన కొనసాగుతోందని ఆనం తెలిపారు. ప్రతి నెల తిరుమలకు వచ్చి భక్తుల సౌకర్యాలు మెరుగుపడ్డాయా? లేదా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని 5,400 ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని తెలిపారు. మఠాలు వ్యాపారాత్మక ధోరణిలో ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చెప్పారు.


# నిరూపిస్తే జగన్‌కు బహిరంగంగా క్షమాపణలు చెబుతా

**అమరావతి :** గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించినందుకు వారిని నిందించడం ఇంకా జగన్ మానుకోలేదని ఏపీ మంత్రి సత్య కుమార్ విమర్శించారు. తనకు అధికారం లేదన్న నిరాశ, నిస్పృహ జగన్‌లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆరోగ్య రంగంలో 52 వేల మందిని రిక్రూట్ చేసినట్లు జగన్ చెప్పారని, కానీ అది పచ్చి అబద్ధమన్నారు. అది నిజమని నిరూపిస్తే తాను జగన్‌కు బహిరంగంగా క్షమాపణలు చెబుతానని సవాల్ చేశారు.

సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత రాష్ట్రంలో నాలుగు శాతంగా ఉందని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ హయాం నుంచే ఈ కొరత 59 శాతంగా ఉందన్నారు. నేటి ఆయన ప్రెస్ మీట్‌లో అధికారం లేదనే నిరాశ ఆయనలో కనిపించిందన్నారు. అధికారానికి దూరమైన ఈ ఐదు నెలల్లో జగన్ దాదాపు డజనుసార్లు మీడియా సమావేశాలు నిర్వహించారన్నారు. ప్రతిసారి తానేదో అద్భుతాలు చేసినట్లు చెప్పారని, అయినప్పటికీ ప్రజలు తనను ఓడించారనే అభిప్రాయంతో ఆయన ఉన్నట్లు తెలిపారు.



ఈరోజు ప్రెస్ మీట్‌లో ఆయన సంపద సృష్టి చేసినట్లు చెప్పారని, కానీ ప్రజాధనంతో ఒక ముఖ్యమంత్రి ఆస్తులను ఎలా పెంచుకోవచ్చునో చెప్పినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. తాను ఈరోజు వైద్య విద్య అంశంపై సమీక్ష నిర్వహించానని, 17 ప్రభుత్వ కాలేజీల్లో 2 వేల మంది అధ్యాపకుల కొరత ఉందన్నారు. జగన్ నిత్యం ప్రజలను నిందించడానికి బదులు తన అసహనాన్ని, నిరాశను అధిగమించే ప్రయత్నం చేయాలని హితవు పలికారు.



V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శుక్రవారం
29-11-2024

సంపుటి : 01 | సంచిక : 207 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD

2009 నవంబర్ 29... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. ఉద్యమ గతిని మార్చేసిన చారిత్రక సందర్భం. నాలుగున్నర కోట్ల ప్రజలను ఒక్క టి చేసి, ఊరూ వాడను ఏకం చేసి, ముక్తకంఠంతో ఉద్యమ అగ్రనేత కు యావత్ తెలంగాణ ప్రజలు మద్దతుగా నిలిచిన రోజు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తెరాసను స్థాపించి, లక్ష్య సాధనకై, ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా వెరవక, అలుపెరుగని పోరాట స్ఫూర్తితో, లక్ష్య సాధన పై అకుంఠిత విశ్వాసంతో, మరణ శాసనాన్ని స్వయంగా లిఖించుకుని, ప్రాణ త్యాగానికి సైతం తెరాస అధినేత సిద్ధమైన రోజు. కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ వచ్చుడో నినాదంతో కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభానికి సిద్ధమైన రోజు. కేసీఆర్ త్యాగ నిరతే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి పునాది అనేది వివాద రహిత అంశం. కాదనలేని వాస్తవం. కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచింది. ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, కేసీఆర్ ఆమరణ దీక్ష తదుపరి సంఘటనల క్రమాన్ని గుర్తు చేసుకునే ప్రయత్నంలో తెలంగాణ ఉద్యమ కారుడు డా.కాచం సత్యనారాయణ రాసిన ప్రత్యేక వ్యాసం.. (ఎడిట్ పేజీలో)

## కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో!





### నేడు అన్ని జిల్లాల్లో దీక్షా దివస్

శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని చెప్పారు. ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేలాది మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

## ప్రధాని మోదీని హత్య చేస్తాం

- అందుకు ప్లాన్ చేశామంటూ ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఫోన్ కాల్
- ఆయుధాన్ని సైతం సిద్ధం చేశామని వెల్లడి
- అప్రమత్తమైన పోలీసులు



5

## కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

### తెలంగాణకు రైల్వేశాఖ తీపి కబురు

### నెరవేరబోతున్న మరో విభజన హామీ




**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణకు రైల్వేశాఖ తీపి కబురు చెప్పింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం నెరవేర్చింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం అక్కడ ఉన్న ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అప్‌గ్రేడ్ చేయాలని గతేడాది జులై 5న దక్షిణ మధ్యరైల్వే జీఎంకురైల్వే బోర్డు లేఖ రాసింది. అప్‌గ్రేడ్ చేసిన యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌లు తయారు చేసేందుకు అనుగుణంగా యూనిట్‌ని అభివృద్ధి చేయాలని ఈ ఏడాది సెప్టెంబరు 9న రైల్వే బోర్డు ఆదేశాలిచ్చింది. కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించాలని మిగతా5లో...





## విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలి

### ఆహారం విషయంలో నిర్లక్ష్యం వద్దు

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేసేందుకు యత్నిస్తే కఠిన చర్యలు

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక

5

### గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

- కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



5

### ‘ఇస్కాన్’పై నిషేధానికి

## బంగ్లా కోర్టు నిరాకరణ!

కార్యకలాపాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు



5

### స్పీకర్ నిర్ణయం తీసుకోకముందు

## అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేం

పార్టీ ఫిరాయింపులపై కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు



**విశ్వంభర, హైదరాబాద్:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. పార్టీ మిగతా5లో...

## ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులా?

### బడిపిల్లలకు బాసటగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా ?

### వారిని వెంటనే విడుదల చేయాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశ్వంభర, హైదరాబాద్:** బడి పిల్లలకు బాసటగా నిలిచిన బీఆర్ఎస్వీ నాయకుల అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విద్యార్థి నాయకులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం అరెస్టు చేసి ఇప్పటికీ తమ విద్యార్థి నాయకుల మిగతా5లో...



## నాకు లంచం ఇచ్చినట్లు ఆధారాలున్నాయా?



- ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదు
- వాస్తవాలు తెలియకుండా పిచ్చి ప్రేలాపనలు చేస్తే ఎలా?
- విద్యుత్ కొనుగోలు ఒప్పందాలతో రాష్ట్రానికి రూ. లక్ష కోట్ల ఆదాయం
- నేను సంపద సృష్టిస్తే చంద్రబాబు ఆవిరి చేశారు
- యూ ఎస్ అధికారుల ఆరోపణలపై ఏపీ మాజీ సీఎం జగన్

**అమరావతి:** అంతర్జాతీయంగా సంచలనం సృష్టించిన ఏపీ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో లంచం వ్యవహారంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీతో విద్యుత్ కొనుగోలులో రూ.1,700 కోట్లు అవినీతికి పాల్పడ్డారని యూఎస్ అధికారులు చేసిన ఆరోపణలపై తొలిసారి జగన్ స్పందించారు. గురువారం తాడేపల్లి మిగతా5లో...

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



### నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 105 | ₹ 127 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 184 | ₹ 210 |

## మూసీ పునరుజ్జీవానికి మేం వ్యతిరేకం కాదు



- ఆ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్నే వ్యతిరేకిస్తున్నాం
- ప్రజలను, పార్లమెంట్‌ను రేవంత్‌రెడ్డి మోసం చేశారు
- కూల్చివేతలపై తప్పుడు సమాచారం ఇచ్చారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**విశ్వంభర, హైదరాబాద్:** మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అసత్యాలుచెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా మిగతా5లో...

## ఝార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం

- నాలుగోసారి పదవి చేపట్టిన జేఎంఎం నేత
- హాజరైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే,ఇండియా కూటమి నేతలు


5

## మహారాష్ట్ర సీఎం ఎవరో!

కొనసాగుతున్న ఉత్కంఠ

అమిత్ షా ఇంట కీలక భేటీ

11



## లోక్‌సభలో ప్రియాంకం

### ఎంపీగా ప్రమాణం చేసిన కాంగ్రెస్ నాయకురాలు

**ఢిల్లీ:** కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టారు. ఇటీవల కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఆమె.. గురువారం ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. సోదరుడు, ఎంపీ రాహుల్ గాంధీ, ఇతర నేతలు వెంట రాగా.. మిగతా5లో...





# కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో!

## నేడు దీక్షా దివస్

**తెలంగాణ సాధనే లక్ష్యంగా ఆమరణ నిరాహార దీక్షకు ముందు వ్యూహరచన, మానసిక సన్నద్ధం కోసం 2009 నవంబరు 26వ తేదీ సాయంత్రం కేసీఆర్ కరీంనగర్ తీగల గుట్టపల్లిలోని ఉత్తర తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. అప్పటికే దీక్షకు సంబంధించి వాతావరణం వేడెక్కడంతో, ఆయనకు పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. మహిళలు ముందుండి వీరతిలకం దిద్దారు. కేసీఆర్ తెలంగాణ భవన్‌లో బస చేయడంతో ప్రభుత్వం కరీంనగర్‌పై ప్రత్యేక దృష్టి నిలిపింది. కేసీఆర్ దీక్షను అడ్డుకోవడానికి 144 సెక్షన్ విధించడం, తెలంగాణ భవన్ వద్ద భారీగా పోలీసులు, ఇంటలిజెన్స్ వర్గాలు చేరడంతో కరీంనగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేసీఆర్ ఆమరణ దీక్ష చేపడుతారా, పోలీసులు అడ్డుకుంటారా అనే సంశయం యావత్ తెలంగాణ ప్రజల్లో టెన్షన్. 29న ఉదయం దీక్షకు బయలుదేరకుండా హౌస్ అరెస్టు చేస్తారని.. మార్గమధ్యలో అదుపులోకి తీసుకుంటారని, దీక్షాస్థలి సమీపంలో అరెస్టు చేస్తారంటూ పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి.అనాటి అర్ధరాత్రి ఏం జరగనుందో అని కరీంనగర్‌లో ఉత్కంఠ క్షణక్షణం పెరిగింది. దీక్షను అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు జరిగాయి. ప్రభుత్వం కేసీఆర్ బస చేసిన ఉత్తర తెలంగాణ భవనం వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించింది. అర్ధరాత్రి 12 గంటలకు భవన్‌ను పోలీసులు చుట్టుముట్టారు. పోలీసుల ప్రయత్నాలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు, నేతలు కూడా పెద్ద సంఖ్యలో భవన్‌కు చేరుకొని కేసిఆర్ కు అండగా లోపలే ఉండి పోయారు. రాత్రంతా ధూంధాం నిర్వహించారు. కార్యకర్తలు పలుమార్లు పోలీసులపైకి రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పెరిగింది.**



**డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడగా మరుసటి రోజు హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లో జరిగిన విజయోత్సవ ర్యాలీ**



### అల్లునూర్ వద్ద...అడ్డగింత

29వ తేదీ ఉదయం తెలంగాణ భవన్‌లోనే కేసీఆర్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ దమనకాండను నిరసించారు. ఉత్తర తెలంగాణ భవన్ నుంచి దీక్షకు సిద్ధమయ్యారు. తర్వాత ఉదయం 7.30 గంటలకు తెరాస సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, నాయిని నర్సింహారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో కలిసి మెదక్ జిల్లా సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలికి వాహనంలో బయలు దేరారు. భవన్‌లో కాకుండా మార్గమధ్యలో అరెస్టు చేయాలనే పక్కా వ్యూహంతో పోలీసులు కేసీఆర్ ను వెంబడించారు. కేసీఆర్ కాన్వాయ్ బయలు దేరగానే, కార్తకర్తలు, మీడియా వాహనాలు అనుసరించకుండా అల్లునూర్ బ్రిడ్జివద్ద నిలిపివేశారు. ఎమ్మెల్యేల వాహనాలను సైతం అనుమతించ లేదు. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అల్లునూరు చౌరస్తా వద్ద వాహానాన్ని నిలిపివేసి కేసిఆర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుకు నిరసనగా అల్లునూరు చౌరస్తాలోని రోడ్డుపై కూర్చొని కేసీఆర్ కొద్దిసేపు ఆందోళన చేశారు. కార్యకర్తలు వాహనాల టైర్లలో గాలి తీసి ముందుకు కదలకుండా చేశారు. అక్కడి నుండి కేసీఆర్‌ను మరో వాహనంలో హుజురాబాద్, వరంగల్ మీదుగా పోలీసులు ఖమ్మం తరలించారు. ఆగ్రహించిన కార్యకర్తలు ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశారు.

### జైలులో కేసీఆర్ ఆమరణ దీక్ష

కేసీఆర్ కు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్‌కు ఆదేశించడంతో.. ఖమ్మం జైలుకు తరలించగా, జైలులోనే ఆయన ఆమరణ దీక్ష ప్రారంభించారు. అలా తెలంగాణ భగ్గుమంది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు వేల సంఖ్యలో రోడెక్కారు. జైల్లో గులాబీ అధినేత దీక్షతో, ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు. డాక్టర్లు వద్దంటున్నా నిమ్స్ లో కూడా దీక్ష కొనసాగించిన కేసీఆర్... కేంద్రం దిగి వస్తేనే వెనక్కు తగ్గుతానని స్పష్టం చేశారు.

### కదం తొక్కిన తెలంగాణ

కేసీఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందన్న సమాచారంతో... తెలంగాణలో అగ్గి రాజుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ ఉరకలెత్తింది. కాకతీయ విశ్వవిద్యాలయం కదం తొక్కింది. శాతవాహన శివాలెత్తింది. పోలీసులు రబ్బరు బుల్లెట్లు వదిలినా.. బాష్పవాయు గోళాలు పేల్చినా విద్యార్థులు పిడికిళ్లు దించలేదు. డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, మేధావులు, రాజకీయ నాయకులు, టీచర్లు, విద్యార్థులు. కోట్ల గొంతుకలు ఒక్కటయ్యాయి. 10 జిల్లాల్లో ఎటు చూసినా జై తెలంగాణ నినాదమే వినిపించింది. వరుస బంద్ లతో బస్సులు, రైళ్లు స్తంబించి పోయాయి. పరిస్థితి చేయి దాటుతుండడంతో.. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రోశయ్య అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికే కట్టుబడి ఉన్న సీపీఎం మినహా మిగిలిన అన్ని పార్టీలు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించాయి. ఇదే విషయం స్పష్టం చేస్తూ ఢిల్లీకి నివేదిక కూడా ఇచ్చాయి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009 (సోనియా జన్మదినం)రోజున కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు ఆ రోజు అర్ధరాత్రి.. అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం ద్వారా ప్రకటింప చేశారు. ఈ ప్రకటనతో యావత్ తెలంగాణ పులకించి పోయింది. ఆందోళన స్థానంలో హర్షాతిరేకాలు చేరాయి. ధర్నాలు, నిరసన స్థానంలో సంబరాలు, విజయోత్సవాలు జరిగాయి.

### ఒక్కరోజులో మారిన దృశ్యం

అయితే ఒక్కరోజులోనే సీన్ పూర్తిగా మారి పోయింది. తెలంగాణ ప్రకటనను అడ్డుకునేందుకు.. సీమాంధ్ర ప్రజాప్రతినిధులు రాజీనామాలతో ఒక్కటయ్యారు. సీమాంధ్ర నేతల తీరుతో కేంద్రం కూడా వెనక్కి తగ్గింది. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను పక్కన పెట్టింది. ఈ ఆలస్యమే తెలంగాణ ఉద్యమకారుల్లో మరింత ఉద్రేకాన్ని రగిల్చింది. చివరగా అన్ని వర్గాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.

### హరీశ్‌రావు....కాచం సత్యనారాయణ...శ్రీకాంతాచారి

కేసీఆర్‌ను అరెస్టు చేసి తరలించే క్రమంలో హరీశ్‌రావు సిద్దిపేటలో ఒంటిపై కిరోసిన్ పోసుకున్నారు. పోలీసులు ఆయన ప్రయత్నాన్ని భగ్నం చేశారు. ఆ క్రమంలో హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ చౌరస్తాలో ఉద్యమ ఇంఛార్జి కాచం సత్యనారాయణ తన ఒంటిపై కిరోసిన్ పోసుకున్నారు. ఆయనను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించే క్రమంలో టీఆర్ఎస్ యువజన నాయకుడు , కాచం అనుచరుడు కాసోజు శ్రీకాంతాచారి పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నారు. మహానేత కేసీఆర్ ను అరెస్టు చేసిన నేపథ్యంలో ఇక తెలంగాణ రాదేమో అనుకున్న ఆవేదనతో ఆయన ఆత్మాహుతికి సాహసించారు. తీవ్రంగా గాయపడిన ఆయనను ఎల్ బీ నగర్ పోలీసులు మరియు ఉద్యమ నాయకులు ఉస్మానియా ఆసుపత్రికి , అక్కడి నుంచి రాత్రి ఏడుగంటలకు అపోలో డీఆర్‌డీఓ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. నాలుగు రోజులు మృత్యువుతో పోరాడి చివరకు డిసెంబరు 3 వ తేదీన కన్నుమూశారు. తెలంగాణ కోసం అమరుడైన తొలి ఉద్యమకారుడిగా చరిత్రకెక్కారు. అక్కడి నుంచి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి దాదాపుగా 1200 మంది విద్యార్థులు సమిధలుగా మారారు.



- డాక్టర్ కాచం సత్యనారాయణ
రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం
సెల్: 9441222429

# అంతర్యుద్ధాన్ని ఆపలేమా?

వరుస ఎన్ కౌంటర్లతో మధ్య భారతం రక్తపు టేరులు పారుతోంది. దక్షిణ భారతానికి ఉత్తర భారతానికి మధ్యనున్న దండకారణ్యం మొత్తం బస్తర్ నుంచి గడ్చిరోలివరకు రక్త మోడుతోంది. పచ్చని మైదానాలు పక్షుల కిలకిల రావాలతో సహజ ఖనిజ సంపద దండిగా ఉన్న నేలలో వేల కొలది గిరిజనుల రక్తం నేలకు ఇంకుతోంది. పాలకులు ఎవరైనా ఎన్‌కౌంటర్ల పేరిట గిరిజనుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి . ఒకటి రెండు చెదురుమదురు సంఘటనలతో ప్రారంభమైన హింసాకాండ వేల ప్రాణాలు బలిగొనడం వరకు వచ్చింది. వరుస ఎదురుకాల్పులలో వేలాది మంది గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. ఆపరేషన్ కగర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం దండకారణ్యం గిరిజనులతో పెద్ద యుద్ధానికి తలపడుతోంది. శాంతి భద్రతల సమస్య రాష్ట్రాలకు సంబంధించింది అయినా కేంద్రం జోక్యం చేసుకోవడమే కాకుండా జాతీయ భద్రతా చట్టాల పేరుతో కేంద్ర బలగాలను రంగంలోకి దింపి యుద్ధం చేయడం అంటే అది అంతర్యుద్ధం కిందికే వస్తుంది. అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం ఒక దేశం తన దేశ పౌరులపై దేశ సైన్యాన్ని ప్రయోగించడం అంటే అది అంతర్యుద్ధం కిందికే వస్తుంది. 1980 - 90 వ దశకంలో ఒకటి రెండు



ఎన్‌కౌంటర్లు జరిగితేనే దేశంలో పెద్ద చర్చ జరిగేది. ప్రస్తుతం దండకారణ్యంలో ప్రజలు వేల సంఖ్యలో ఎన్ కౌంటర్‌ల పేరిట హత్యకు గురవుతున్నప్పటికీ పౌర సమాజం నుండి గానీ, అటు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాల నుండి గానీ, జాతీయ మానవ హక్కుల సంఘాల నుండి గానీ ఎలాంటి చలనం చర్చ లేకపోవడం మారిన ప్రజా చైతన్యానికి అద్దం పడుతోంది. తన సొంత పౌరులపై అధునాతన మిలటరీ టెక్నాలజీని వాడటం తద్వారా మనుషులను మట్టు పెట్టడం లాంటి సంఘటనలు భారత ప్రభుత్వానికి శోభ అనిపించుకోదు. గిరిజన సంఘాలు జాతీయ పౌర హక్కుల సంఘాలు తమ అభ్యంతరాలను, నిరసనలను తెలిపినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం తన దమన కాండను యథావిధిగా కొనసాగిస్తోంది.మరోవైపు మరోవైపు హింస ప్రతి హింసలో నలిగిపోతున్నది మాత్రం నష్టపోతున్నది అమాయక ఆదివాసీ బిడ్డలే .ఈ హింసాకాండకు ఇప్పటికైనా చరమగీతం పాడకపోతే అరుదైన గిరిజన తెగలను, వారి ఫోటోలను మనం మ్యూజియంలో మాత్రమే చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

### ఖనిజ సంపదకు ఎసరు

ఆదివాసీల విషయంలో జాతీయంగా అంతర్జాతీయంగా ఎన్ని చట్టాలు ఉన్న అవి ఏవి దండకారణ్యంలో వర్తించడం లేదు. ఆదివాసీలపై వారి ఉద్ధరణ కోసం పనిచేస్తున్నామని చెప్పుకుంటున్న స్వచ్ఛంద సంస్థలు వాళ్ళ పేరుతో కోట్ల రూపాయల దేశీ విదేశీ నిధులను సొమ్ము చేసుకోవడంతో నే చేతులు దులిపేసు కుంటున్నారు. ప్రపంచంలో ఉన్న చాలా దేశాలు తమ దేశంలో ఉన్న సహజ ఖనిజ సంపదను భవిష్యత్తు తరాల కోసం భద్రపరుచుకుంటుంటే మన దేశం మాత్రం విదేశీ మైనింగ్ కాంట్రాక్టర్లకు ధారాదత్తం చేస్తోంది. మన పొరుగున ఉన్న చైనాలో అపారమైన సహజ సంపద ఉన్నప్పటికీ మైనింగ్ జోలికి వెళ్లకుండా విదేశాల్లో మైనింగ్ కాంట్రాక్టులను సొంతం చేసుకుంటూ తమ దేశంలో పెద్ద ఎత్తున నిలువలను నిల్వ చేసుకుంటోంది.కర్ణాటక రాష్ట్రంలో బళ్లారి ప్రాంతంలో జరిగిన ఐరన్ ఓర్ మైనింగ్ సంపదంత చైనాకు వాయు సముద్ర మార్గంలో గుట్టలుగా నిలువ చేసుకున్నారు. నిజానికి మన దేశ జనాభా దృష్ట్యా, భవిష్యత్తు అవసరాలకు ఈ ఖనిజ సంపద అవసరం ఎంతో ఉంది. మన దగ్గర ఉన్న నిల్వలు అంతరించిపోతే భారత్ భావితరాలకు కనీస సంపద అందకుండా పోతుంది. కనీసం ఈ అవగాహన కూడా లేని పాలకులు యథేచ్ఛగా దశాబ్దాల కాలంగా అది ఏ ప్రభుత్వాలు అయినా మన దేశం సంపదను మన దేశ పౌరులకు కాకుండా విదేశాలకు తరలిస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాకు ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రం లాంటి దామగుండం అడవి ప్రాంతం ఇప్పటికే నేవీ రాడార్ కేంద్రానికి వేలాది ఎకరాల అరణ్యం అదృశ్యం కానుంది. యావత్ తెలంగాణకు తలమానికమైన నల్లమల అడవులు కూడా మైనింగ్ పెనుభూతం కోరల్లో త్వరలోనే చిక్కనుంది. యురేనియం వజ్రాల మైనింగ్ కంపెనీల కోరల్లో చిక్కి అడవి ప్రాంతం కాలుష్యం కోరల్లో చిక్కనుంది. ఇప్పటికే నల్లమల అడవి ప్రాంతాన్ని మైనింగ్ కోసం డిబీర్ సంస్థ తన పనిని వేగవంతం చేసింది. అరుదైన ఖనిజ సంపద ఈ దేశంలోని ఆదివాసీల పాదాల కింద వేల సంవత్సరాలుగా పదిలంగా ఉంది.సంపదపై కన్నేసిన బడా అంతర్జాతీయ మైనింగ్ మాఫియా కు అడ్డంగా ఉన్న గిరిజన ఆదివాసీతెగలను అంతమొందించేందుకు పాలకులతో కుట్రలు పన్ని రకరకాల విష ప్రయోగాలతో ఇప్పటికే లక్షల మందిని పొట్టన పెట్టుకున్నారు. అది చాలాదన్నట్టు ఇప్పుడు తుపాకులు, ఆటోమేటిక్ మెషిన్ గన్నులు యుద్ధ ట్యాంకర్లతో దండకారణ్యం అంతా యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారు. రోజు పదుల సంఖ్యలో ఆదివాసీలు మావోయిస్టుల పేరుతో చంపబడుతున్నారు. ఇప్పటికైనా ఆదివాసీ హననం ఆగకపోతే దేశం అంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న మహాకవి గురజాడ మాటలకు అర్థం లేకుండా పోతుంది.

-దొమ్మాట వెంకటేష్
సామాజిక,రాజకీయ విశ్లేషకుడు
సెల్: 98480 57274

# మూసీ పునరుజ్జీవానికి మేం వ్యతిరేకం కాదు

(మొదటి పేజీ తరువాయి)

పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇళ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో



పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

## ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులా?

(మొదటి పేజీ తరువాయి)

జాడ చెప్పకుండా రాత్రంతా తిప్పుతారా అని ప్రశ్నించారు. ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని మండి పడ్డారు. సమస్యలపై నిలదీస్తే నిర్బంధాలా, బడిపిల్లలకు బాసటగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగుల అన్నం పెడుతున్నారని ప్రశ్నిస్తే కేసులు పెడ్తారా అని విమర్శించారు. గురుకుల సమస్యలపై, విద్యార్థుల ఆత్మహత్యలు, పిల్లల మరణాలపై గళమెత్తితే గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు. మా బీఆర్ఎస్వీ నాయకులు గురుకుల బాట పాడుతాం అంటే అడ్డుకుంటారా అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అరెస్టు చేసిన వానికి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాలు, జడ్పీ స్కూళ్లల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలకు నిరసనగా మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ వద్ద బీఆర్ఎస్వీ నేతలు బుధవారం మెరుపు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ సహా విద్యార్థి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల మరణాలు, ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని విమర్శించారు. కేసీఆర్ హయాంలో దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ గురుకులాలు.. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లపై నమ్మకం పోతున్నదని తెలిపారు. సర్కార్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ పర్యటిస్తుందని తెలిపారు.

## 'ఇస్కాన్'పై నిషేధానికి బంగ్లా కోర్టు నిరాకరణ!



**ఢాకా:** ఇస్కాన్ పై నిషేధించేందుకు బంగ్లాదేశ్‌లోని ఢాకా హైకోర్టు నిరాకరించింది. ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో హిందూ సంస్థ కార్యకలాపాలపై నిషేధం విధించాలన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. అయితే, దేశంలో ఇస్కాన్ ఇటీవలి కార్యకలాపాలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో నివేదిక ఇవ్వాలని అటార్నీ జనరల్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మరోవైపు ఇస్కాన్ తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోందని, దీనిపై నిషేధం విధించాలని పది మందితో కూడిన సుప్రీం కోర్టు న్యాయమూర్తుల బృందం అక్కడి ప్రభుత్వానికి లీగల్ నోటీసు పంపించింది. ఇటీవలి ఘర్షణల్లో ఓ న్యాయవాది మరణానికి కారణమైన వారిని విచారించాలని డిమాండ్ చేసింది. అయితే, ఇస్కాన్ హిందూ మతానికి చెందిన సంస్థ అని, దాని కార్యకలాపాలపై దృష్టి సారిస్తున్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఢాకా హైకోర్టుకు ఇటీవల తెలిపింది.

**కృష్ణదాస్ ప్రభు అరెస్టుపై పెద్ద ఎత్తున హిందువల నిరసన**

బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్ ప్రభును ఢాకా పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిని వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులు పెద్దఎత్తున నిరసనలు చేపడుతున్నారు. అయితే, గతంలో ఇస్కాన్‌లో క్రియాశీలంగా ఉన్న చిన్మయ్.. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అన్ని పదవులకు దూరమైనట్లు సమాచారం.

**'ఐసీసీ'లో హసీనాపై విచారణ జరపండి: మహమ్మద్ యూనస్**

మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ (ICC)లో విచారణ జరపాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఆదేశించారు. ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీం ఏ ఖాన్‌తో ఈ అంశంపై చర్చించినట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. షేక్ హసీనాపై బంగ్లాదేశ్‌లో ఇప్పటికే 150కిపైగా కేసులు నమోదైన విషయం తెలిసిందే.

## విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలి

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, గురుకులాలను తరచూ తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ''విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అందజేయాలి. మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచాం. ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేసేందుకు యత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యులైన వారిపై జిల్లా కలెక్టర్లు వేటు వేయాలి. వదంతులతో భయాందోళనలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల్లోంచి తొలగించేందుకూ వెనుకాడబోం'' అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

- కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విశ్వంభర,హైదరాబాద్:** ఇటీవల గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలు తేల్చేందుకు ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారితో కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గురుకులాలు, హాస్టళ్లు, అంగన్వాడీలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షించనుంది. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనుంది. పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉంటారని సీఎస్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వంట చేసే ముందు కిచెన్ పరిశీలించి పరిశుభ్రత నిర్ధారించాలి, ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు ఆహారం వడ్డించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

**సమస్యలపై అధ్యయనం..**

**తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్రవ్యాప్త పర్యటన**

తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో మెరుగైన విద్య అందించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేసేందుకు ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలో కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్, వెంకటేశ్, జ్యోత్స్నలు పర్యటన చేపట్టారు. గురువారం నుంచి డిసెంబరు 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో పర్యటించి.. అక్కడి పరిస్థితులను కమిషన్ సభ్యులు పరిశీలించనున్నారు. గురువారం సంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్‌లలో కమిషన్ పర్యటించనుంది. ఈ నేపథ్యంలో కమిషన్ పర్యటనకు సహకరించడంతోపాటు.. అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# లోక్‌సభలో ప్రియాంకం

(మొదటి పేజీ తరువాయి)

కేరళ సంప్రదాయాన్ని ప్రతిబింబించే 'కసావు' చీర ధరించి ప్రియాంక సభకు వచ్చారు. గురువారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ ఓం బిర్లా కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్యాంగ ప్రతిని చేతబూని ఆమె ఈ ప్రక్రియను పూర్తిచేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అరంగేట్రం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ తొలి అడుగులోనే భారీ విజయాన్ని నమోదు చేశారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో తన సమీప ప్రత్యర్థిపై 4,10,931 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో ఇదే స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన (3.64 లక్షలు) మెజార్టీని ఆమె అధిగమించారు. ఎంపీ హోదాలో మొదటిసారి లోక్‌సభలోకి అడుగుపెట్టారు. వయనాడ్‌లో విజయంతో.. నెహ్రూ-గాంధీ కుటుంబంలో దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించిన మూడో వ్యక్తిగా ప్రియాంక గుర్తింపు పొందారు. ఇదివరకు ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ కూడా కర్ణాటకలోని బళ్లారి నుంచి పోటీ చేసి విజయం సాధించినప్పటికీ.. అమేఠీలోనూ గెలిచిన ఆమె ఆ తర్వాత దాన్ని వదులుకున్నారు. ఇక, ప్రియాంక రాకతో ఇప్పుడు ఒకేసారి ముగ్గురు నెహ్రూ-గాంధీ కుటుంబ సభ్యులు పార్లమెంటు ఎంపీలుగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు. రాహుల్ రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ప్రియాంక తో పాటు నాందేడ్ ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ నేత రవీంద్ర వసంతరావ్ చవాన్ కూడా నేడు ప్రమాణం చేశారు.

**కొనసాగుతున్న వాయిదాల పర్వం**

మరోవైపు, అదానీ వ్యవహారంతో ఉభయసభల కార్యకలాపాలకు గురువారం కూడా అంతరాయం కలిగింది. దానిపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో తొలుత వాయిదా పడిన రెండు సభలు మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ప్రారంభమయ్యాయి. అయితే పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోవడంతో తిరిగి శుక్రవారానికి వాయిదాపడ్డాయి.

## కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే బోర్డు సూచించింది. విభజన హామీల అమలుపై తెలంగాణ అధికారులు, కేంద్ర అధికారులతో హోం శాఖ నిర్వహించిన భేటీలో ఈ విషయం వెల్లడైంది.

## స్పీకర్ నిర్ణయం తీసుకోకముందు

(మొదటి పేజీ తరువాయి)

మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కేఏ పాల్ పిటిషన్‌లో కోరారు. వారు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలన్నారు. దానం నాగేందర్ గత పదేళ్లలో కాంగ్రెస్ , బీఆర్ ఎస్ పార్టీలు మారుతూ వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు ఇలా పార్టీలు మారితే ప్రజాస్వామ్యంపై నమ్మకం పోతుందని చెప్పారు. వాళ్లపై చర్యలు తీసుకోపోతే ఎమ్మెల్యేలు పార్టీ మారడం సహజమైపోతుందని కేఏ పాల్ వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు చెప్పింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని ఇటీవల తీర్పులో వెలువరించామని పేర్కొంది. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే ఆ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించలేమని స్పష్టం చేసింది.

## ప్రధాని మోదీని హత్య చేస్తాం



**ముంబయి:** ఈ మధ్య ప్రముఖులపై బెదిరింపులకు పాల్పడుతూ ముంబయి ట్రాఫిక్ పోలీసులకు వరుస ఫోన్ కాల్స్ రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా గురువారం మరో కాల్ వచ్చింది. ఈసారి ఏకంగా ప్రధాని మోదీ పై బెదిరింపులకు పాల్పడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముంబయి ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు గురువారం ఉదయం ఓ బెదిరింపు కాల్ వచ్చింది. అందులో ప్రధాని నరేంద్ర మోదీ ని హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు ఓ మహిళ బెదిరించారు. అందుకు ఓ ఆయుధాన్ని సైతం సిద్ధం చేసుకున్నట్లు చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితురాలి నుంచి వచ్చిన ఫోన్ కాల్‌ను ట్రేస్ చేస్తున్నారు. సదరు మహిళ మానసిక అనారోగ్యంతో బాధపడుతుండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా.. ఇటీవల బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను బెదిరిస్తూ ముంబయి ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు వరుసగా బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే.

# కేటీఆర్.. దిలావర్‌పూర్ రండి

- ఇథనాల్ పరిశ్రమపై అక్కడే తేలుద్దాం
- మంత్రి సీతక్క సవాల్



**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ ఎస్ హయాంలోనే నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఇచ్చారని మంత్రి సీతక్క అన్నారు. ఈవిషయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే పరిశ్రమకు అనుమతులు ఎవరు ఇచ్చారో మాట్లాడదామని.. దిలావర్‌పూర్ రావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో గాంధీభవన్ వద్ద సీతక్క మీడియాతో మాట్లాడారు. '' బీఆర్ ఎస్ హయాంలో ఎన్నో పరిశ్రమలకు కనీసం గ్రామసభలు కూడా నిర్వహించకుండా అనుమతులు ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన లక్షల ఎకరాల అసైన్డ్ భూములను రియల్ ఎస్టేట్ కోసం తీసుకున్నారు. ఇప్పుడు మాత్రం గ్రామసభల్లో ఒకరిద్దరిని రెచ్చగొట్టి అధికారుల పైకి ఉసిగొల్పుతున్నారు. ఇథనాల్ పరిశ్రమలో డైరెక్టర్‌గా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకుడు ఏపీకి చెందిన పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు ఉన్నారు. ఆ పరిశ్రమకు అనుమతులు ఇచ్చే సమయానికి మరో డైరెక్టర్‌గా తలసాని కుమారుడు సాయి ఉన్నారు. కేటీఆర్.. ఎక్కడెక్కడో తిరగడం ఎందుకు?ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దాం. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేలుద్దాం. మీ హయాంలోనే పరిశ్రమకు అనుమతులు ఇచ్చినట్లు ఇప్పటికైనా ఒప్పుకోండి. ఈ అంశంపై ఆధారాలతో సహా త్వరలోనే వాస్తవాలు వెల్లడిస్తాం. అసెంబ్లీలో దీనిపై చర్చ పెడతాం. తప్పుడు ప్రచారాలతో ఎక్కువ రోజులు మనుగడ సాగించలేరు'' అని సీతక్క మండిపడ్డారు.

**కుట్రదారులను బయటపెడతాం**

హాస్టళ్లలో వరుస ఘటనల వెనక కుట్ర ఉన్నట్లు భావిస్తున్నామని సీతక్క అన్నారు. దీనిపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని.. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. అవసరమైతే అధికారులను సర్వీసు నుంచి తొలగిస్తామని మంత్రి హెచ్చరించారు.

# ఇథనాల్ కంపెనీలో మాకు వాటాలు లేవు

**నిరూపిస్తే వాళ్లకే రాసిస్తా.. మాజీ మంత్రి తలసాని**



**విశ్వంభర, హైదరాబాద్:** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు.


## నాకు లంచం ఇచ్చినట్లు ఆధారాలున్నాయా?

(మొదటి పేజీ తరువాయి)



నివాసం నుంచి జగన్ మీడియాతో మాట్లాడారు. వైసీపీ పాలనలో సెకీతో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, రాష్ట్రానికి కలిగిన లాభాలు, చంద్రబాబు హయాంలో 2014-19 వరకు జరిగిన కొనుగోలు వల్ల కలిగే నష్టాలను ఆయన వివరించారు. నాకు లంచం ఇవ్వబోయినట్లు ఎక్కడైనా ఆధారాలున్నాయా అని తెలిపారు. ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదని స్పష్టం చేశారు. వాస్తవాలు తెలియకుండా తనపై పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లున్నాయని వివరించారు. 2021లో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో సెకీతో 9వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు చర్చలు జరిగాయని వివరించారు. యూనిట్‌కు రూ. 2.49పైసలకు సెకీతో 25 సంవత్సరాలకు ఒప్పందం జరిగిందన్నారు. అంతకుముందు రూ.5.10పైసలకు కొన్న విద్యుత్‌ను తాము రూ. 2.49పైసలకు కొనుగోలు చేశామని అన్నారు. దీంతో పాటు ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జెస్ కింద కేంద్రం ప్రత్యేక ప్రోత్సహకాలు ఇస్తామని సెకీ ఆఫర్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం వల్ల లక్ష కోట్ల రూపాయలు ఆదాయం వస్తే ఎవరైనా వద్దంటారా? అని ప్రశ్నించారు. రూ. లక్ష కోట్లు ఆదా చేయడం సంపద సృష్టి కాదా అని అన్నారు. సెకీ ఒప్పందం చారిత్రక నిర్ణయమని తెలిపారు. నేను సంపద సృష్టిస్తే చంద్రబాబు ఆవిరి చేశారని, చంద్రబాబు అబద్ధపు ప్రచారాలు, బురద చల్లడం ధర్మమేనా అని పేర్కొన్నారు. సెకీతో జరిగిన ఒప్పందం విషయం మంత్రివర్గ సమావేశంలో చర్చించడంతో పాటు డిస్కంలు అంగీకారం తెలిపాయని వెల్లడించారు.

# ఝార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం



**రాంచీ:** ఝార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు. రాంచీలోని మొరహాబాదీ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా తదితర ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. ఇప్పటివరకు మూడు సార్లు సీఎంగా పని చేసిన ఆయన.. తాజాగా నాలుగో సారి బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సీఎం పదవికి రాజీనామా చేసిన ఆయన.. 5 నెలల అనంతరం జైలు నుంచి విడుదలయ్యారు. మళ్లీ సీఎం పగ్గాలు చేపట్టిన హేమంత్.. ప్రజల్లో నమ్మకాన్ని కూడగట్టుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. తన సతీమణితో కలిసి విస్తృతంగా ప్రచారం చేపట్టి పార్టీని విజయ తీరాలకు చేర్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం భారీ విజయం సాధించింది. రాష్ట్రంలో 81 స్థానాలుండగా.. జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. భాజపా 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) రెండు, ఏజేఎస్‌యూపీ, లోక్ జనశక్తిపార్టీ (రాం విలాస్), జేఎల్‌కేఎం, జేడీయూ చెరో ఒక స్థానం చొప్పున గెలుచుకున్నాయి. దాంతో జేఎంఎం నేతృత్వంలోని కూటమి తాజాగా రాష్ట్రంలో కొలువుదీరింది.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి కార్యక్రమాలు





**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు విశ్రాంత ఉద్యోగి గూగులోతు కిషన్ నాయక్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయాలను సాధిస్తామని, పూలేని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలను అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ వెంకన్న, సేవాలాల్ సేన మైబాద్ జిల్లా అధ్యక్షులు గగులోతూ నందులాల్ నాయక్, రాష్ట్ర నాయకులు మాలోతు సురేష్ నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జి బోద సుమన్ నాయక్ పాల్గొన్నారు.

### సామాజిక దార్శనికుడు - కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డి

**విశ్వంభర, హనుమకొండ:** బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆయన చూపిన బాట అనుసరణీయమని, అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కమలాపూర్ ఏఎంసీ ఛైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్,కార్పొరేటర్ మామిండ్ల రాజు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్, జిల్లా ఓబీసీ సెల్ ఛైర్మన్ బొమ్మతి విక్రమ్, వైస్ ఛైర్మన్ గజ్జి సాగర్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లహరి, సీనియర్ నాయకులు బొంత సారంగం, శ్రీకర్, కవిత డివిజన్ అధ్యక్షులు పల్లపు రమేష్,కుమార్ యాదవ్, శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ...

**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి కార్యక్రమం మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సామాజిక ఉద్యమ నాయకులు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని పురస్కరించుకొని పూలే విగ్రహం వద్ద ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి భారీ ఎత్తున పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ చదువంటే తెలియని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆ రోజుల్లో శ్రీ విద్యకు పెద్దపీట వేసే విధంగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి విద్యను నేర్పించి తన భార్య తోటి అనేకమంది స్త్రీలకు విద్యను అందించి స్త్రీల ఎదుగుదలకు దారి చూపిన మహానేత సంఘసంస్కర్తలు జ్యోతిరావు పూలే అని అటువంటి వ్యక్తులునీ స్మరించుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, మనం ఇంకా గర్వంగా చెప్పుకోవొచ్చు, అంతేకాకుండా ఈరోజు స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారంటే వారు ఆరోజు పోరాటపటిమనే కారణం, బ్రాహ్మణ సమాజాన్ని ఎదిరించి ధిక్కరించి ఎన్నో ఆటుపోట్లు పడి ఆ రోజుల్లో ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తులు జ్యోతిరావు పూలే సావిత్రి బాయ్ పూలే దంపతులు. వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం స్త్రీలకు పెద్దపీట్ట వేస్తూ అనేక సంక్షేమా పథకాలు అమలు పరుస్తూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాగనే ప్రగతి భవన్ పేరుని జ్యోతిరావు పూలే భవనంగా పెరు మార్చి, ఆ భవనంలో ఒక దళిత ఉపముఖ్యమంత్రి అయినా భట్టి విక్రమార్కకు అంకితం చేసిన ఘన చరిత్ర కేవలం మన





కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### సమన్యాయ సత్యశోధకుడు జ్యోతిరావు పూలే

**విశ్వంభర, సంగారెడ్డి:** జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని గురువారం చిట్కుల్ లోనీ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ నివాసంలో పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతు అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు విద్య, మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప వ్యక్తి ఫులే అని, ఆయన దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్(సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్య కోసం పనిచేశారని గుర్తుచేశారు. ఆయన బాట సమాజనికి అనుసరణీయం అని నీలం మధు అభిప్రాయపడ్డారు.

### మహిళల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిబాపూలే

**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం మరియు యువజనసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘసంస్కర్త, మహిళల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని,ముఖ్యంగా 1850 వ సంవత్సరం కాలంలో మహిళలు విద్యకు నోచుకోకుండా సమాజానికి చాలా దూరంగా బ్రతికేవారు వారి యొక్క అభ్యున్నతి కోసం ఆ కాలంలోనే విద్యాసంస్థలు నెలకొల్పి మహిళలకు విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఈసందర్భంగా పాల్గొన్న నాయకులు ఆయన సేవలు కొనియాడారు. ఈసందర్భంగా నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి మూడ



రవి,యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ళ రాఘవేందర్,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి,గురిగళ్ల లక్ష్మయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ నరేష్ నాయక్ నాయకులు లాయక్ అలీ,పాండు, తదితరులు పాల్గొన్నారు.

### కక్కిరేణిలో..

**విశ్వంభర, రామన్నపేట:** మహాత్మా జ్యోతీబా పూలే సామాజిక, సమానత్వం, మహిళా సాధికారత, విద్యాభివృద్ధికి అవిశ్రాంతంగా సమాజ మార్పు కోసం కృషి చేసిన మహనీయుడని యం.పీ.పీ యస్ కక్కిరేణి పాఠశాల ఉపాధ్యాయులు జి.గణేష్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, బాలికల విద్య అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప విద్యావేత్త అని, మహనీయులు, చిరస్మరణీయులని, మహోన్నతుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీ.గోపాల్ రెడ్డి, కె.కృష్ణ, యం.స్వర్ణలత, సామాజిక కార్యకర్త వేముల సైదులు, ధనలక్ష్మి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు భాను శ్రీ, జయలక్ష్మి, అక్షిత, జేశ్విక, శివ, మనోజ్, వర్షిత్, మణికంఠ, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

### బనహీన వర్గాల కోసం పోరాడిన నాయకుడు పూలే

**విశ్వంభర, ఎల్బీనగర్:** మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఎల్.బి.నగర్ లోని ఆయన విగ్రహానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం,పేద,అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారు అని తెలిపారు.

### మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే

### ఉప్పల శ్రీనివాస్ గుప్త

**విశ్వంభర, ఎల్బీనగర్:** మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని టీ పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఎల్బీ నగర్ చౌరస్తా లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అని అన్నారు. సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కిడి ప్రభాకర్, జోగి, మహేందర్, బిక్షపతి, సైదులు, మహేష్, శివ కుమార్, సాయి, ప్రభాకర్, భాస్కర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

**విశ్వంభర, అంబర్‌పేట్:** భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా,మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో అంబర్ పేట్ నియోజకవర్గం అలీ కేఫ్ చౌరస్తా లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సీడబ్ల్యూసీ మెంబర్ దీపా దాస్ మున్షి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, అంబర్పేట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రోహిన్ రెడ్డి, తెలంగాణ కార్పొరేషన్ ఫిషర్మెన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్, తెలంగాణ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, బొల్లు కిషన్, తెలంగాణ ప్రదేశ్ కార్యదర్శి లక్పతి యాదగిరి గౌడ , శంభుల శ్రీకాంత్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు పులి జగన్, పుల్ల నారాయణస్వామి, దిండి రాంబాబు, గరిగంటి రమేష, అప్సర, యూసుఫ్, జయ్ రామ్, రామ్మోహన్రావు, గడ్డం శ్రీధర్ గౌడ్, షేక్ జమీస్, కోటం అనిల్ రావు, సుధాకర్ పాల్గొన్నారు.

### అణగారిన వర్గాల అక్షర జ్యోతి : సోమ గోవర్ధన్ గౌరవ అధ్యక్షులు భగత్ సింగ్ స్టడీ సర్కిల్

**విశ్వంభర, మహబూబాబాద్:** భగత్ సింగ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. గౌరవఅధ్యక్షులు సోమ గోవర్ధన్ ఆధ్వర్యంలో భగత్సింగ్ స్టడీ సర్కిల్ సభ్యులు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య అని విశ్వసించి మధ్యయుగపు చీకటి కాలంలో అణగారిన వర్గాల అక్షర చైతన్యం కోసం పోరాడిన అక్షర జ్యోతి, నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఆనాటి దురాచారాలు కట్టుబాట్లకు ఎదురీది బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, తను మాత్రమే కాకుండా తన అర్ధాంగి అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి, తద్వారా స్త్రీ విద్యను ప్రోత్సహించి దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని అందించిన ఘనత వారికే దక్కుతుందని, ఆ మహనీయుల ఆశయాలను కొనసాగించడానికి ప్రభుత్వాలు, ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు కృషి చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ స్టడీ సర్కిల్ సభ్యులు కోశాధికారి కొమిరే ఉప్పలయ్య, సోమ సైదులు రెడ్డి మరియు ధరావత్ వీరన్నలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.









## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలపై స్పందించరా?

### బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు



**విశ్వంభర,. హైదరాబాద్:** సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారాయని బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ హాస్టళ్ల దుస్థితి ఇలాగే ఉందన్నారు. అవినీతి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వత్తాసు పలుకుతుందో అర్ధం కావడం లేదన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నారాయణపేట జిల్లా డీఈవో బదిలీ వెనుక మర్మం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో కోదండరాం, ఆకునూరు మురళి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. హాస్టళ్లలో పరిస్థితి దారుణంగా ఉందని గతంలో మాజీ మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు ఆవేదన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరుస ఘటనలు జరిగితే సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని ఆక్షేపించారు. ఏ పార్టీ ఎవరితో కలిసి పనిచేస్తుందో ప్రజలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ నేతలు బయట విమర్శలు చేసుకుంటున్నారు.. లోపాయికారిగా కలిసి వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు.

## శ్రవణ్ కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

**విశ్వంభర, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసు లో శ్రవణ్ కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. నిందితుడు విచారణకు సహకరించడం లేదని.. ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. శ్రవణ్ కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది.

## ఎవరి మ్యూజిక్‌కు.. ఎవరు డాన్స్ చేస్తున్నారో ప్రజలకు అర్థమైంది

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** గురివింద గింజ తరహాలో బీఆర్ ఎస్ వ్యవహరిస్తోన్న తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారాస నుంచి గెలిచిన వారిని కాంగ్రెస్‌లోకి.. చేతి గుర్తుపై గెలిచిన వారిని గులాబీ పార్టీలోకి పంపించుకుని.. మంత్రి పదవులు తీసుకున్నప్పుడు.. ఎవరు? ఎవరితో కలిసినట్లో కేటీఆర్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఈ మేరకు కిషన్ రెడ్డి 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్, బీఆర్ ఎస్‌లపై విమర్శలు గుప్పించారు.



మేం గిల్లినట్లు చేస్తాం.. మీరు ఏడ్చినట్లు చేయండని తెరచాటు ఒప్పందంతో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా పని చేస్తున్నాయని ఆరోపించారు. పదేళ్ల పాటు బీఆర్‌ఎస్ అనుసరించిన మోసపూరిత విధానాలనే.. కాంగ్రెస్ పార్టీ ఏడాదిగా అనుసరిస్తోందన్నారు. బీఆర్‌టస్ హయాంలో జరిగిన కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం చూస్తే ఎవరితో ఎవరు కలిసున్నారనే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. ఎవరు సంగీతం వాయిస్తే.. ఎవరు డాన్స్ చేస్తున్నారో ప్రజలకు ఇప్పటికే అర్థమైపోయిందని ఎద్దేవా చేశారు.



## శ్రీజ్యోతి స్వరూప అన్నప్రసాద సేవా సమితిని సందర్శించిన ఎంపీ వద్దిరాజు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం మమత రోడ్డులో గురువారం శ్రీజ్యోతి స్వరూప అన్నప్రసాద సేవా సమితిని సందర్శించారు. ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు తోట వీరభద్రం, వేముల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సమితిని సందర్శించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ వద్దిరాజు 80వేల రూపాయలు అందజేసి అన్నప్రసాద వితరణ చేశారు. స్వాములకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా నల్లగట్ల శ్రీనివాసరావు, బోయపాటి శ్రీను, ఆకుల వినయ్,ముత్తినేని మురళీకృష్ణ, మామిడి నరేష్ స్వాములు ఎంపీ రవిచంద్ర, తోట వీరభద్రంలను శాలువాలతో సత్కరించి ప్రసాదం అందించారు.

## విద్యుత్ వైర్లు తగిలి పశుగ్రాసం దగ్ధం



విశ్వంభర, హుజూర్ నగర్: విద్యు త్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ వైర్లు తగిలి పశుగ్రాసం కాలి బూడిదైన ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. బూరుగడ్డ గ్రామానికి చెందిన పొదిల సైదులు తన పొలం బేతవోలు శివారులో ఉండటం వలన వరి గడ్డిలోడుతో కొండపురం, బేతవోలు రోడ్లో వస్తున్న ట్రాక్టర్ కు వైర్లు తగలడం తో గడ్డి మొత్తం పూర్తిగా కాలిపోయింది ట్రాక్టర్ ట్రక్ కాలీ బూడిదైంది. ఆరు కాలాలు పండించిన పశుగ్రాసం బూడిద కావడంతో రైతు బాధపడడం జరిగింది.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన కాలి బూడిదైన పశుగ్రాసం కు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతు వేడుకోవడం జరిగింది.

## రైస్ మిల్లు డ్రైవర్ల వేతన అలవెన్సులను తక్షణమే పెంచాలి



విశ్వంభర, హుజూర్ నగర్: హుజూర్ నగర్ రైస్ మిల్లు డ్రైవర్ ల వేతన అలవెన్సులను తక్షణమే పెంచాలని టీయన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. హుజూర్ నగర్ బుధవారం రాత్రి రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు కు రైస్ మిల్ డ్రైవర్ లు రెండవ నోటీసు ఇచ్చారు. అనంతరం రోషపతి మాట్లాడుతూ అగ్రిమెంట్ 31 అక్టోబర్ 2024 నాటికి పూర్తి అయినందున తిరిగి అగ్రిమెంట్ చేయక పోవటం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న, రామయ్య, శ్రీను, అంజయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన గోవిందారం విద్యార్థులు



విశ్వంభర: భీమారం: జగిత్యాల జిల్లా బీమారం మండలం గోవిందారం ఉన్నత పాఠశాల కు చెందిన ఆకునూరి అశ్విత, భూపతి అవంతిక, తుమ్మ హర్షవర్ధన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో జావెలిన్ త్రో 600, 400 పరుగు పందెంల లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అశ్విత, అవంతిక రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్యం రెడ్డి ప్రకటించారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అస్ఫాక్ హుస్సేన్, వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం, స్కూల్ విద్యార్థులు ఆకునూరి అశ్విత, భూపతి అవంతిక, తుమ్మ హర్షవర్ధన్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రస్థాయిలో ఎంపికై నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**డాక్యుమెంట్ పోయినది**

నేను, మడుపు రమేష్ S/o.LATE.M.BRAHMA CHARY, వయస్సు సుమారు 44 సంవత్సరాలు, Occ: వ్యాపారం, R/o. ప్లాట్ నెం.8, Sri. శేషసాయి రెసిడెన్సీ, ఫ్లాట్ No.G2, సంతోషిమా నగర్ కాలనీ, సఫిల్‌గూడ, నేరేడ్‌మెట్, R.K.పురం పోస్ట్, సికింద్రాబాద్-500056.
నేను, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, సంతోషిమానగర్ కాలనీ నుండి మల్కాజిగిరికి బైక్‌లో ప్రయాణిస్తుండగా, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 982/1979, తేదీ: 24/09/1979, SRO, పైన పేర్కొన్న రిజిస్టర్డ్ ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది. దయచేసి దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Ramesh 8125666655

# రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైంది

### రియల్టర్స్ అసోసియేషన్ జేపీసీ అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్



**విశ్వంభర, ఎల్‌బీ నగర్:** తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ వనస్థలిపురంలోని రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఎఫ్ టి.ఎల్, బఫర్ జోన్ల గురించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. సామాన్య ప్రజల నుండి బడా బాబుల వరకు రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడ్డ వారి జీవనోపాధి కోల్పోయింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడక ముందు నుండి ఏడాదికాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రశ్నార్థకంగా మారింది. ప్లాట్లు, భూములు, భవనాలు అమ్మాలన్నా, కొనాలన్నా రియల్ ఎస్టేట్ వ్యాపారులలో భయంకరమైన పరిస్థితి నెలకొన్నది. రాష్ట్ర ప్రభుత్వానికి ఇండ్లు ప్లాట్లు భవనాలు,భూముల ద్వారా వచ్చే ఆదాయం ద్వారనే ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం లేక రియల్టర్లు లబో దిబో అంటున్నారు. హైడ్రా చర్యతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు హడలెత్తిపోతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రా చర్యలతో ఎన్నో ఏళ్ల కింద కొన్న ప్లాట్లు భూములు భవనాలు నిర్మించుకున్నామని, అప్పటి అధికారులు, పాలకులు మాకు అన్ని విధాలుగా వసతులు కల్పించారని ఇప్పుడు హైడ్రా చర్యలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్లాట్లు భూముల రేట్లు సామన్య ప్రజలు కొనుకొని అమ్ముకునే విదంగా ఉండేదని అన్నారు. ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్క రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల గురించి తెలుసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలకు ప్రజలలో అవగాహన పెంచుకొని ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉన్న ప్లాట్లు, ఇల్లు కొనాల వద్దా అని ఆలోచిస్తున్నారు. ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పర్యాటక ప్రాంతము ప్రభుత్వ భూమి తదితర అంశాలపై సామాన్య ప్రజలకు అవగాహన వస్తుందని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ప్రత్యామం చూపాలని వారికి అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హైడ్రా చర్యలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇబ్బందులు గురికావద్దని భవిష్యత్ తరాల దృష్టిలో ఉంచుకొని మెరుగైన జీవనోపాధి అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిందని అన్నారు. గత పాలకుల వైఫల్యం మూలంగా రాష్ట్రంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు కబ్జాల గురయ్యానని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా మిగిలిన చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బత్తుల అంజయ్య, ఉపాధ్యక్షులు చెన్ రెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టిపల్లి జానయ్య, జనరల్ సెక్రటరీ మేక యోగిశ్వర్ రెడ్డి, ట్రెజరర్ బత్తుల శోభన్, సహాయ కార్యదర్శి మాదగోని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి బదులుగా ఆసుపత్రిని ఏర్పాటు చేయండి




**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో 1952లో ఏర్పడిన పది పడకల ఆసుపత్రి ఇప్పటివరకు యాభై పడకల వరకు విస్తరించి, ఈ ప్రాంత ప్రజల వైద్యం కోసం సేవలు అందిస్తుంది. ఈ ఆసుపత్రి నిత్యం వెయ్యి మంది అవుట్ పేషెంట్లతో కిటకిటలాడుతుంది. అయినా ఇక్కడ సరిపడా డాక్టర్లు లేక కొంతమంది డాక్టర్లతో సేవలు అందిస్తున్నారు. రామన్నపేటలో ఆసుపత్రికి గతంలో వంద పడకల హాస్పిటల్ గా అవకాశం వచ్చినది. కానీ ఇక్కడి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఈ ఆసుపత్రి ఇంకా హెల్త్ సెంటర్ గా కొనసాగుతున్నది. గత ప్రభుత్వాలు ఈ ఆసుపత్రిని ఈ ప్రాంత ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి నోచుకోక నిరాశగా మిగిలినది. గత ఆరు నెలల నుండి ఈ ప్రాంతం ప్రజలు వివిధ పార్టీల నాయకత్వం ఆధ్వర్యంలో ఇప్పటివరకు జిల్లా అధికారుల దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి వినతి పత్రాల ద్వారా తెలియజేసిన ఈ విషయాన్ని వైద్య శాఖ కమిషనర్ దృష్టికి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి కూడా వినతి పత్రాల ద్వారా తెలియచేసినా, ఇప్పటివరకు ఎలాంటి సమాచారం గానీ ఏరియా ఆసుపత్రి ఏ మూలకు పోయిందో తెలియకపోవడం విచారకరంగా ఉందని రెబ్బస్ రాములు ఒక ప్రకటనలో అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఓకే ఒక్కటి భువనగిరి పట్టణంలో ఏరియా హాస్పిటల్ మాత్రమే ఉన్నది. రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు మండలాలలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా కొనసాగుతున్నాయి. ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈనెల 21న మెడికల్ కాలేజీగా రీజినల్ డైరెక్టర్ పరిధిలోకి వెళ్లినది. అందుకు యాదాద్రి జిల్లాలో జిల్లా హాస్పిటల్ లేదు. ప్రభుత్వ అధికారులు, వైద్య అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జిల్లాకు జిల్లా ఆసుపత్రి కావాలని, దీనికి 75 సంవత్సరాల చరిత్ర కలిగిన రామన్నపేటలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా ఆలోచించి, రామన్నపేటలో జిల్లా దవాఖాన ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈనెల డిసెంబర్ లోగా జిల్లా హాస్పిటల్ గా మార్చకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో మండల ప్రజల పక్షాన నిలబడి ప్రజలను చైతన్యం చేసి, ఉద్యమాలను చేస్తామని జిల్లా దవాఖానా ఏర్పాటు అయ్యే వరకు పోరాటం సాగిస్తామని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ, మాజీ కార్యవర్గ సభ్యులు, రామన్నపేట యాదాద్రి జిల్లా, రెబ్బస్ రాములు డిమాండ్ చేశారు. రామన్నపేటకు వచ్చిన వైద్య సిబ్బంది వివిధ ప్రాంతాలకు డిప్యూటేషన్ గా వెళ్లడం జరిగినది. ఆ డిప్యూటేషన్లను రద్దుచేసి, అధికారులు వెంటనే రామన్నపేటకు రప్పించాలని వైద్య అధికారులను కోరుతున్నామన్నారు.

## కుడా చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపిన వడ్డేపల్లి బాధిత రైతులు

- గ్రీన్ జోన్ లో ఉన్న భూములను రెసిడెన్షియల్ జోన్ గా మార్చినందుకు హర్షం




**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ 60వ డివిజన్ లోని వడ్డేపల్లి రైతులకు చెందిన గ్రీన్ జోన్ లో ఉన్నటువంటి 100 ఎకరాల భూమిని రెసిడెన్షియల్ జోన్ గా చేయాలని 3 నెలల క్రితం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని కలిసి విన్నవించుకోవటం జరిగింది. వారి సమస్యను పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్ గా మార్చిన సందర్భంగా రైతులందరూ ఈరోజు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇంచార్జీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ కడియం కావ్య లకు కుడా కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ ఎటువంటి సమస్యలున్న మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నాగరాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మా భూములు గ్రీన్ జోన్ లో ఉండటం వల్ల నానా ఇబ్బందులకు గురయ్యామని, స్వగ్రామమైన గత మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కు పలు సార్లు విన్నవించుకున్నప్పటికి ఏనాడూ పట్టించుకోలేదని, మా సమస్యను అతి తక్కువ కాలంలోనే వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్కరించి రెసిడెన్షియల్ జోన్ గా మార్చినందుకు గాను ఈరోజు అందరం కలిసి కృతజ్ఞతలు తెలుపుటకు వచ్చామని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, కటకం కిషన్, అశోక్, నుయా యాదగిరి, రవీందర్ రెడ్డి, సదాశివ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## నేడు నల్లగొండలో చేపట్టే దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి

### రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి, సూదిరెడ్డి నరేందర్ రెడ్డి



**విశ్వంభర, నార్కెట్ పల్లి:** శుక్రవారం నల్లగొండలో చేపట్టే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి, నార్కట్ పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు నార్కట్ పల్లి వివేరా హోటల్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పారని అన్నారు. ఆయన చేపట్టిన దీక్షకు దిగివచ్చిన కేంద్రం తెలంగాణపై ప్రకటన చేసిందని అన్నారు. కాబట్టి దానిని గుర్తు చేసుకుంటూ 29వ తేదీని దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పట్టు వదలని విక్రమార్కుడిలా కేసీఆర్ యావత్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమస్ఫూర్తిని ప్రతీ తెలంగాణ పౌరుడిలో నింపాల్సిన భాధ్యత మనందరిపై ఉన్నదని వారు అన్నారు, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త భాధ్యతగా శుక్రవారం నల్లగొండలో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, వంగూరు:** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం ఉల్పర గ్రామంలో గురువారం రోజు ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంబించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరిదాన్యం పండించిన రైతులు అందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు నర్మద జనార్దన్, ఎమ్మార్వో మురళీమోహన్, ఏపీఎం చంద్రయ్య, ఎంపీడీఓ విజయభాస్కర్, గ్రామ అధ్యక్షురాళ్లు లక్మమ్మ, కాశమ్మ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## లెప్రసీ అవగాహన, కేసుల నిర్ధారణపై నోడల్ సూపర్‌వైజర్లకు శిక్షణ



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన డీఎంహెచ్ఓ కార్యాలయం లెప్రసీ అవగాహన, కేసుల నిర్ధారణ పై జిల్లాలోని నోడల్ సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగినది. జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం వరంగల్ జిల్లాలో రెండు డిసెంబర్ నుండి 15 డిసెంబర్ వరకు ఉదయము 6 గంటల నుండి 9 గంటల వరకు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సహకరించి ఒంటిపైన పాలిపోయిన, రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి సూపించాలని, చెవి వెనక, ముంజేతులు, కాళ్లు ఉపరితల నరుములు, చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో, పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని మనం చేసిన పాపాల వల్ల వచ్చిందని గాని, శాపం వల్ల వచ్చిందని అని భావించవద్దు, కుష్టి వ్యాధి మైకోబాక్టీరియం లెప్రీ అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఇది అన్ని రోగములవలే నయమవుతుందని తెలిపినారు. కుష్టి వ్యాధితో బాధపడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరిచేసి నయం చేయవచ్చునని, ప్రజలంతా సహకరించి తమ వ్యాధులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. శిక్షణానంతరం సర్వేకు సంబంధించిన ఐఈసీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, డీపీఎంఓ లు వెంకన్న, అనుపమ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 29 న నల్లగొండలో దిక్షా దివస్



**విశ్వంభర, నార్కట్ పల్లి:** నల్లగొండ జిల్లాలో ఈ నెల 29 న దిక్షా దివస్ జరుగుతుందని మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనలని నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ రేగట్టే, మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడారు. కే.సీ.ఆర్ దీక్షతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, ఆనాటి గుర్తుగా తెలంగాణ వ్యాప్తంగా దీక్షా దివస్ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలన కాదు దొరల పాలన అని ఎద్దేవాచేశారు. గురుకుల పాఠశాలలో 50 మంది విద్యార్థులు మృతి చెందితే పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమాయక గిరిజన రైతులను జైల్లో పెట్టడం జరుగుతుందని, రైతు రుణమాఫీ పై హరీష్ రావు సవాల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ స్వీకరించలేక పోయారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం లోపే విఫలం అయ్యిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని వారు గుర్తుచేశారు. దీక్ష దివాస్ 29 న నల్లగొండ జిల్లాలో జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా దీక్ష దివాస్ ను నిర్వహించడం జరుగుతుందని, గురుకుల పాఠశాలలో 50 మంది విద్యార్థులు మృతి చెందితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదని, అమాయక గిరిజన రైతులను జైల్లో పెట్టడం జరుగుతుందని, లంగచర్ల, రైతు రుణమాఫీ పై హరీష్ రావు సవాల్ ను రేవంత్ రెడ్డి స్వీకరించలేక పోయారని మాజీ గ్రంధాలయ చైర్మన్ రేగట్టే కామెంట్స్ చేశారు.

## కరాటే, కుంగ్‌ఫుతో శారీరక, మానసిక వికాసం



**విశ్వంభర, షాద్ నగర్:** కరాటే, కుంగ్ ఫూ లు విద్యార్థులకు, యువతకు శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగపడుతాయని సీనిహీరో, కరాటే కింగ్ సుమన్ తెలిపారు. ఈ సందర్బంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో కుంగ్ ఫూ విద్యార్థులు హైదరాబాద్ లో సీనిహీరో సుమన్ ను కలిశారు. అహ్మద్ మాస్టర్ హీరో సుమన్ ను శాలువా, పూలమాల తో సత్కరించారు. ఈ సందర్బంగా కుంగ్ ఫూ విద్యార్థులకు హీరో సుమన్ సర్టిఫికెట్ లు అందజేసి అభినందనలు తెలియజేశారు. కుంగ్ ఫూ లో మంచి ప్రావీణ్యం సంపాదించి తల్లిదండ్రులకు, ఊరికి, రాష్ట్రనికి, దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

- ముదిరాజులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్
- నీలం మధు ముదిరాజ్
- బీసీ గణనతో పెరగనున్న రాజకీయ అవకాశాలు
- ఐక్యతతో ముందుకు వెళితేనే గుర్తింపు



**విశ్వంభర, రంగారెడ్డి జిల్లా :** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపాలిటీలో ముదిరాజ్ సంక్షేమ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు పెద్దపీట వేసి ముదిరాజ్ జాతి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో కొన్ని పార్టీలు ముదిరాజులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు టికెట్లు ఇచ్చి గుర్తింపునిచ్చిందని కొనియాడారు. అసెంబ్లీలో ముదిరాజులకు అవకాశం కల్పించడమే కాకుండా స్థానిక సంస్థలలో మన ప్రాతినిధ్యం పెరిగేందుకు బీసీ కులగణనను ప్రారంభించారని గుర్తు చేశారు. బీసీ కులగణన పూర్తయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ముదిరాజుల బీసీ ల ప్రాతినిధ్యం పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయి అన్నారు. గత ఎన్నికల ముందు ముదిరాజులకు రాజకీయ గుర్తింపు కోసం ఐక్యంగా పోరాడిన మన జాతి బిడ్డలంతా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఐకమత్యంతో ముందుకు కదిలితే మన హక్కులను సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. మన గుర్తింపు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మనమంతా మద్దతుగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు, శంకర్ పల్లి మండలాధ్యక్షుడు తలారి మైసయ్య, అందె బాబయ్య, డాక్టర్ మద్దెల సంతోష్, రావులపల్లి నారాయణ, శ్రీకాంత్,నరేష్,జంగయ్య, రాములు, మన్నే వెంకటేశ్, లింగం, స్థానిక ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన స్టాళ్లను రైతులు సద్వినియోగపరుచుకోవాలి



**విశ్వంభర, ఆమనగల్లు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రైతు పండుగ పేరిట ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29, 30 తేదీలలో మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు అవగాహన స్టాళ్లను రైతన్నలు సద్వినియోగపరుచుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ రవీందర్ రావు, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ రవీందర్ రావు, డీసీసీబీ ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు గంప వెంకటేష్ గుప్తా లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు రైతు పండుగ పేరిట రైతన్నల అభివృద్ధి సంక్షేమమే, ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. డీసీసీబీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన స్టాళ్లను గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతన్నలు సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఈ స్టాళ్ళ లో రైతన్నల విత్తనాల ఎంపిక నుంచి పంట సేకరణ, పండించేంతవరకు ప్రతి అంశంపై గ్రామీణ ప్రాంత రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం రైతన్నలకు మంచి అవకాశం దక్కిందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన సలహాలు సూచనలను పాటించి పంటలను సాగు చేసి అధిక దిగుబడి పొంది.. లబ్ధి పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు రంగారెడ్డి, వెంకటయ్య, భీమ్ రెడ్డి, భూపాల్ రావు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఊట్ల గ్రామంలో మత్స్య సంఘం భవనం ప్రారంభం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం
- నీలం మధు ముదిరాజ్



**విశ్వంభర, సంగారెడ్డి:** మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ఆధ్వర్యంలో మత్స్య సంఘం భవన ప్రారంభోత్సవం తో పాటు సత్యనారాయణ వ్రతం, కార్తీక మాస వన భోజనాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మత్స్యకారుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో చేపల పెంపకానికి చేప పిల్లల పంపిణీ ప్రక్రియను ప్రారంభించిందని, మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్తీక మాసం సందర్భంగా శివ కేశవులని పూజిస్తూ ఏర్పాటు చేసిన వన బోజనాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వన బోజనాలు ఐక్యతను సూచించడంతో పాటు మనషుల మధ్య స్నేహభావం పెంపొదిస్తుందని తెలిపారు. మనం ఐకమత్యంగా ముందుకు కదిలితేనే సమాజంలో మన జాతికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్,కాంగ్రెస్ నాయకులు ఎట్టయ్య, మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, గారెల మల్లేష్, మాణిక్యరావ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్,అశోక్,గణేష్,వీరేష్, పూజరి రాజు, సాయి,శ్రీశైలం,రఘు, మహిళలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్యామలా దేవి జూనియర్ కాలేజీలో కన్నుల పండుగగా ఫెస్ట్



**విశ్వంభర, హైదరాబాద్:** ఎ. శ్యామలా దేవి జూనియర్ కాలేజీలో ఫెస్ట్ కన్నుల పండుగగా గురువారం జరిగింది. పద్మజ మల్లికార్జున్, ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ టిమ్ మరియు నివేద కుమార్, సెక్రటరీ టీవైఎం, ఐవీఎస్ హేమ మాలిని, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఇతర ట్రైం సభ్యులు రిబ్బన్ కటింగ్, వివిధ స్టాల్ లా ను ప్రారంభించారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, థియేట్రికల్ మ్యాజిక్, వీడియో గేమ్‌లు, ఫిజికల్ గేమ్స్, ఫుడ్ స్టాల్, వివిధ రకాల పోటీలు స్పెల్‌థాన్, గానం, డ్యాన్స్, మిమ్మల్ని మీరు వ్యక్తపరచండి. చాల స్కూల్స్ కాలేజీల వారు పాల్గొన్నారు.



నార్కెట్‌పల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన దుబ్బ మురళీ ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధితునికి ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు సట్టు సతయ్య, భరత్ స్వామి తదితరులు ఉన్నారు. (విశ్వంభర, నార్కెట్‌పల్లి)

## నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన ఆరు నెలల దన్విత






**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన తిగుళ్ళ శ్రావణి-శివ దంపతుల కూతురు దన్విత ఆరు నెలల వయసులో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించి అందరినీ ఆశ్చర్య పరిచింది. అతి చిన్న వయసులో తొమ్మిది సెట్స్ ఫ్లాష్ కార్డ్స్ అనగా 250౦ కార్డులను గుర్తించి ఈ ఘనత సాధించిందని వారు తెలిపారు. దన్విత నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడంతో ఆమె తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుండే పిల్లలను క్రమశిక్షణతో పెంచడంతో గ్రామస్తులు తల్లిదండ్రులను, ఆరు నెలల దన్వితను అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవాలనుందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. మండల ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరుతున్నారు.

## సౌత్ జోన్ పోటీలకు గీతం కబడ్డీ జట్టు

- అంతర్ విశ్వవిద్యాలయ కబడ్డీ
- మహిళా ఛాంపియన్ షిప్ 2024-25

**విశ్వంభర, సంగారెడ్డి:** ప్రతిష్టాత్మకమైన దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ 'కబడ్డీ మహిళా ఛాంపియన్ షిప్ 2024-25'లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బాలికల జట్టు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఛాంపియన్ షిప్ తమిళనాడులోని కరైకుడిలోని అలగప్ప విశ్వవిద్యాలయంలో నవంబర్ 29 నుంచి డిసెంబర్ 2 వరకు జరుగుతుందన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ నెల పోటీలను భారతీయ విశ్వవిద్యాలయాల అసోసియేషన్, అలగప్ప విశ్వవిద్యాలయంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. గీతం కబడ్డీ జట్టు విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరులో ఉన్న మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన అథ్లెట్ల యొక్క శక్తివంతమైన సమష్టి శక్తిగా డాక్టర్ నారాయణరావు అభివర్ణించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియను అనుసరించి, జట్టు సభ్యులు తమ నైపుణ్యాలను, పోటీతత్వాన్ని ప్రాంతీయ వేదికపై ప్రదర్శించడానికి ఎంపిక చేశామన్నారు. విద్యార్థులలో క్రీడలు, శారీరక ధారుఢ్యాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. టోర్నమెంటు కోసం సన్నాహకంగా, గీతం ఉన్నతాధికారులు, స్పోర్ట్స్ డైరెక్టర్ తదితరులు జట్టు సభ్యులకు తమ హృదయ పూర్వక మద్దతు, ప్రోత్సాహాన్ని అందించడమే గాక జట్టు సామర్థ్యాలపై విశ్వాసం వ్యక్తం చేసినట్టు తెలిపారు. గీతం జట్టు విజయవంతమైన ఫలితంగా తిరిగి రావాలని వారంతా ఆకాంక్షించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భక్తి భావం పెంపుతోనే సమాజంలో శాంతి, సామరస్యాలు

### కడ్తాల్‌లో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో కాంటేకార్ మాధవి మనోహర్ దంపతుల ఆధ్వర్యంలో వారి కుమారుడు శంతన్ కన్నె స్వామి ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమానికి స్థానిక మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గురుస్వాములు మల్లారెడ్డి, విజయ్, రాజు, మహేష్, సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో వేదమంత్రాలచే గణపతి పూజ, అయ్యప్ప స్వామి అభిషేకం మరియు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో, భజన సంకీర్తనలతో పూజా ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించిన శంతన్ మరియు స్వాములను మాజీ సర్పంచ్ అభినందించారు. భక్తి భావాల పెంపుతోనే సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లువెరిస్తాయని అన్నారు. దైవ కార్యక్రమాల నిర్వహణ ఒక పుణ్య కార్యమని, అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, నాయకులు తిరుమలేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా పత్తిని కొనుకోలు చేయాలి




**విశ్వంభర, రామన్నపేట:** ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేసి పత్తి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా పత్తి లక్షా ఐదు వేల ఎకరాలు పంట వేశారు. పండించిన రైతులు పత్తిని అమ్మటానికి సీసీఐ కేంద్రాలకు వెళితే, గతంలో పంట నమోదు చేసుకోలేదని సీసీఐ వారు వెనుకకు పంపుతున్నారు. ఆరుగాలం కష్టపడి అప్పులు చేసి పండించిన పత్తిని మధ్య దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని రైతులు నష్టపోతున్నారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కనీసం దండోరా వేయించి రైతులకు అవగాహన కల్పించకపోవడం మూలంగా అవగాహన లేని రైతులు వ్యవసాయ అధికారుల వద్ద పంట నమోదు చేసుకోలేకపోవడంతో, ఇప్పుడు రికార్డుల్లో పేరు లేదని కొనుగోలు చేయకపోవడం సరికాదన్నారు. కౌలు రైతులవి కాకుండా పట్టాదారు పాసుబుక్కులు పెట్టి నమోదు చేసుకోవడం మూలంగా కౌలు రైతులు నష్టపోతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తి పండించిన రైతులు సీసీఐ కేంద్రాల తీరుతో ఆందోళన చెందుతున్నారని, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి సీసీఐ కేంద్రాల్లో ఎలాంటి షరతులు లేకుండా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి, కలెక్టర్ చొరవ తీసుకొని నమోదు కానీ రైతులను గుర్తించి ధ్రువీకరణ పత్రాలు అందించి కొనుగోలు చేయాలన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, మీర్ ఖాజా అలీ తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదవ ఎక్స్‌పో



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదవ జె.ఐ.ఎ యమ్.యస్.యమ్.ఈ ఎక్స్‌పో. జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కార్యాలయం లో గాంధీజీ విగ్రహానికి పూల మాలవేసి జ్యోతి ప్రజ్వలన వేసి ప్రదర్శన శాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఎక్స్పో లో వివిద విభాగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పాల్గొని వారి వారి ఉత్పత్తులు స్టాల్స్ లో ప్రదర్శించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఎక్స్పో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గత 5 సార్లు గా జరుపు కుంటున్నామని ప్రతి పారిశ్రామిక వేత్తలు పాల్గొని, ఒక వస్తువు తశయారి,ముడి సరుకులు, మార్కెటింగ్, ప్యాకేజీ తదితర అంశాలపై ఈ ఎక్స్పో స్టాల్స్ ద్వారా తెలియ జెస్తోంది అని మనకు మన ప్రక్కన ఉండే పరిశ్రమ వివరాలే మనకు తెలియకుండా ఉంటుదని కావున అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చి చూడాలని, అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఎక్స్పో మూడు రోజులు నవంబర్ 28,29,30 తేదీ లలో జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా యస్.విజయ్ కుమార్, జాయింట్ డైరెక్టర్ అండ్ హెచ్ఓడీ, మినిస్టరి ఆఫ్ ఎంఎస్ఎంఈ పాల్గొన్నారు. వారితో పాటు అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి కిషోర్, కోశాధికారి దుర్గయ్య గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు రైతుల కోసమే పనిచేస్తుంది

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



విశ్వంభర, ఆమనగల్లు: తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమాజంలో అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రైతు సదస్సులో భాగంగా ఈ నెల 30న మహబూబ్నగర్లో రైతులకు వ్యవసాయ ఎగ్జిబిషన్ ఆధునిక పద్ధతులు, యాంత్రికరణ అక్కడ నిర్వహించే స్టాల్స్ ను చూసి వివిధ రకాలైన ఆధునిక యంత్రాలపై అవగాహన నిర్వహించబడుతుంది. కావున మన జిల్లా నుండి రైతులు ఈ రైతు సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిదంగా మహబూబ్ నగర్ లో జరిగే బహిరంగ సభ కు సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నందున రంగారెడ్డి జిల్లా నుండి రైతులు, కాంగ్రెస్ కిసాన్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని రంగారెడ్డి జిల్లాలో ఉన్న నాలుగు మండలాలకు 1000 మంజూరయ్యాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతుల పొలాల్లో నుండి వెళు న్న పెద్దపెద్ద విద్యుత్ లైన్ల ఆల్టైన్ మెంట్ మార్చడానికి 20 కోట్ల 11 లక్షలు మంజూరైనట్టు కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు.

## బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**విశ్వంభర, ఎల్బీనగర్:** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ రోడ్డు సమీపంలో నూతనంగా నెలకొల్పిన పీ.పీ.బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో తమ,తమ జీవన అభివృద్ధికి తోడ్పాటు అందించుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,నిర్వాహకులు ప్రసన్న కుమార్,శ్రీనివాస్ నాయకులు అనిల్ చౌదరీ,సతీష్ గౌడ్,రాఘవేందర్ రావు,మనోజ్,పోగుల రాంబాబు,కృష్ణా,శ్రీశైలం,కుంచాల రాంబాబు,మల్లారెడ్డి,లక్ష్మీపతి, భావన శ్రీనివాస్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం

## ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్




**విశ్వంభర, సూర్యాపేట:** వ్యక్తి ఎదిగినప్పుడు సమాజం ఎదుగుతుందని, సమాజం ఎదుగుదలతో దేశ అభివృద్ధి జరుగుతుందని అలాంటి అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కోర్టు బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల పోరాటం రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. చట్టపరమైన మార్పులతో పాటు అభివృద్ధి చట్టాల మార్పు పై అవగాహన ఎంతో అవసరం అన్నారు. చట్టాలపై న్యాయవాదులకు పూర్తి అవగాహన ఉన్నప్పుడే కేసుకు సత్వర పరిష్కారం లభించి కక్షిదారులకు సరైన న్యాయం చేయగలుగుతారన్నారు. ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని ఒకరి ద్వారా ఒకరు చర్చ జరుపుకున్నప్పుడే ఏ విషయమైనా అవగతం అవుతుందని అన్నారు. కేసును స్వీకరించడమే కాకుండా ప్రతి కార్యక్రమంలో మహిళ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో న్యాయవాదుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. పేద ప్రజల రక్షణ కోసం ఐ ఏ ఎల్ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం వారి హక్కుల పరిరక్షణ కోసం ఐ ఏ ఎల్ కృషి చేస్తుందన్నారు. వృత్తిలో ఎదురవుతున్న సవాలు, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు నూతన చట్టాలపై అవగాహనకు నవంబర్ 30న వరంగల్ జరుగు రాష్ట్ర మహాసభల్లో చర్చించి తీర్మానాలను రూపొందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి డప్పు మల్లయ్య, కేవీఎల్, గుడిపూడి వెంకటేశ్వర్ రావు, బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి మురళి, సత్యనారాయణ పిల్లే, బిక్షమయ్య గౌడ్, కొంపెల్లి లింగయ్య, కాకి రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణ మహిళా న్యాయవాదులు పెండం వాణి, కూచిపూడి శశిరేఖ, బి సుజాత, కాసం సరిత, కే ప్రియదర్శిని, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు కుర్చీలు, ఇతర సామాగ్రి పంపిణీ



**విశ్వాంభర, పరిగి:** పట్టణంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మంజూరు అయింది. కానీ ఎలాంటి వసతులు లేక ఫ్యాకల్టీ ఇబ్బందులు పాలవుతున్న సమయంలో పరిగి మండల పరిధిలోని బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన డీసీసీ సెక్రెటరీ రామచంద్రయ్య యాదవ్ యొక్క గురువు ఎకనామిక్స్ నరసింహారెడ్డి కలిసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చైర్లు, ఇతర సామాగ్రి తన సొంత డబ్బులతో ఇవ్వడం జరిగింది. దీంతో డిగ్రీ కళాశాల అధ్యాపకులు రామచంద్రయ్య యాదవ్ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, డీసీసీ ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, మైపాల్, రాజ పుల్లారెడ్డి,చిన్న నరసింహులు, వెంకటేష్, సత్యనారాయణ, శివకుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లు కట్టకుంటే కరెంట్ కట్



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలో కరెంటు బిల్లు ఒక్క నెల కట్టకున్న కరెంట్ కట్ చేస్తామంటూ ఏఈ మరియు లైన్మెన్లు దౌర్జన్యంగా కట్ చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని బాధితులు తెలిపారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో ఒక నెల కట్టని వారికి ఫైన్ తో పాటు కట్టే అవకాశం ఇచ్చారు కానీ ఈ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి 200 యూనిట్లు ఫ్రీ గా ఇచ్చారని, అంతకుమించి వచ్చిన వారిని లైన్మెన్ ఏఈ కరెంట్ లైన్ కట్ చేసి ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయడానికే ఇలా చేస్తున్నారని దీనిపై స్పందించి కాంగ్రెస్ నాయకులు మన జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి కరెంట్ బిల్లు కట్టని వారికి ఫైన్ తో కట్టించుకునే అవకాశం ఇప్పించగలరని కోరారు. గతంలో ఫైన్ తో కట్టే వాళ్ళం అని లైన్మెన్ ని అడిగితే అలాంటి అవకాశం లేదని దురుసు గ%ా

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రతిఒక్కరూ సహకరించాలి : డీఎస్పీ జి. రవి




**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట కొత్తబస్టాండ్ వద్ద సాయంత్రం ట్రాఫిక్ నియంత్రణను డీఎస్పీ జి. రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలు ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా సహకరించాలని సూర్యాపేట డీఎస్పీ రవి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాకేంద్రంలో సాయంత్రం ఆకస్మికంగా కొత్తబస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డీఎస్పీ వెంట ట్రాఫిక్ ఎస్ఐ సాయి కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**విశ్వంభర, సంగారెడ్డి:** పాఠశాలలో పరిశు భ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధించిన అధికారులను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు మండలం పెద్ద కంజర్ల, ఇంద్రేశం గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ లలో భాగంగా ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి గురుకుల పాఠశాల, ఇంద్రేశం ప్రాధమిక ఉన్నత పాఠశాల, పెద్దకంజర్ల బాయ్స్ బీసీ గురుకుల పాఠశాల లను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సందర్శించారు. ఇంద్రేశం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ అనుమతి లేకుండా సెలవు పై ఉన్న సంగతి గుర్తించి వారికి సోకాస్ నోటీస్ ఇవ్వవలసిందిగా ఎంఈఓ ను ఆదేశించారు. గురుకుల పాఠశాల వంటశాలలు, తరగతి గదులను తనికి చేశారు. భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని అన్నారు.అనంతరం సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులు కేటాయించేలా చర్యలు తీసుకుంటారని కలెక్టర్ సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రతిరోజూ ఉపాధ్యాయులు వంతుల వారీగా ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరి పరిశీలించాలని ఆదేశించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నీటి వసతి, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.విద్యార్థుల కు కల్తీ ఆహారం ఫుడ్ ఫైజన్ వంటి వరుస ఘటనలు జరగుతున్న నేపథ్యం లో కలెక్టర్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకొంది.

# విద్యార్థి దశనుంచే ట్రాఫిక్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

## ఆకట్టుకున్న విద్యార్థుల రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ




**విశ్వంభర, ఎల్బీనగర్:** విద్యార్థులు చిన్ననాటి నుంచే ట్రాఫిక్ పై అవగాహన పెంపొందించుకోవాలని పాణినీయ మహావిద్యాలయ ప్రిన్సిపాల్ ఉషారాణి సూచించారు.వీవీనగర్ లోని పాణినీయ మహావిద్యాలయ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు రోడ్డు భద్రత కోసం చేపట్టాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్లకార్డులు చేతబూని చైతన్యపురి, వివినగర్, కమలానగర్ కాలనీలలో ర్యాలీ చేపట్టారు. హెల్మెట్ ధరించకుండా, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంవలన వచ్చే అనర్థాలను వివరిస్తు విద్యార్థులు రూపొందించిన ప్లే కార్డులు ప్రతిఒక్కర్ని ఆలోచింపచేసేలా ఉన్నాయి. ఆటోలలో ఓవర్ లోడింగ్,అతివేగం మూలంగా జరిగే రోడ్డు ప్రమాదాలను వివరించేలా విద్యార్థులు గీసినచిత్రాలు ఆకట్టుకున్నవి. విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,ట్రాఫిక్ పోలీసులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

## శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు



**మహబూబాబాద్, విశ్వంభర:** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీ నందు ఫీల్డ్ స్టాఫ్, మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్గా మహబూబాబాద్ జిల్లా పరిధిలో పనిచేయటకు ఇంటర్ ఆ పైన విద్యార్హతతో ద్విచక్ర వాహనంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఉండి ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేదీ. 30 నవంబర్ 2024 రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు తేదీ 30 నవంబర్ 2024 న ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కార్యాలయం, రూం. నెం.25 రెండవ అంతస్థు లో జరుగు జాబ్ మేళాకు తమ రెజ్యూమ్, ఆధార్ బ్యాంకు ఖాతా వివరాలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్హత కాపీలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# బీడీ కార్మికులకు 4016 రూపాయల కార్మిక భృతి చెల్లించాలి



**విశ్వంభర, చిన్న చింతకుంట:** మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండల కేంద్రం లో టీఎఫ్టీయు అనుబంధ తెలంగాణ బీడీ కార్మిక సంఘం నాయకులు మీడియా సమావేశం లో పాల్గొని మాట్లాడారు. ఈనెల 30న మహబూబ్ నగర్ వస్తున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ బీడీ కార్మిక సంఘం (టీ ఎఫ్ టీ యూ అనుబంధం) కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. అందుకు అనుమతి కోరుతూ జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇచ్చామన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సానుకూలంగా నిర్ణయం వస్తుందని భావిస్తున్నామని అన్నారు. బీడీ పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులందరికీ 4016 రూపాయల కార్మిక బృతి చెల్లించాలని, మహబూబ్ నగర్ జిల్లాలో సుమారు పదివేల మంది బీడీకార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరికి అనారోగ్య సమస్యలు ఏర్పడితే ప్రవేట్ హాస్పిటల్ పై ఆధారపడే పరిస్థితి ఉంది కాబట్టి చిన్న చింత కుంట మండల కేంద్రంలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ కార్మిక హాస్పిటల్ నిర్మించాలని, పీఎఫ్ లో ఎదురయ్యే టెక్నికల్ సమస్యలు ప్రభుత్వ పరిష్కరించి కార్మికులు పి ఎఫ్ లో జమ చేసుకున్న డబ్బులు అన్నింటిని కూడా కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని. పని మానేసిన కార్మికులకు, చనిపోయిన కార్మిక కుటుంబాలకు చట్టప్రకారం గ్రాటివిటీ ఇవ్వాలని. బీడీ కార్మికులందరికీ 150 చదరపు గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడం కొరకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని. ఈ న్యాయమైన డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వాలని నర్ణయించామని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కార్మికుల ఈ న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. యాదగిరి, నాయకులు బుజ్జన్న, బాబు, డేనియల్, చెన్నప్ప పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు

## ప్రభుత్వ ఉద్యోగిగా చూపి నిరుపేదకు పెన్షన్ ఆపిన అధికారులు : కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** గత బీఆర్ఎస్ హయాంలో భూ సమస్యలే కాకుండా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దశాబ్దకాలం విఫల మయ్యారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జెన్నాయిగూడ రైతు సమస్యలపై రచ్చబండ నిర్వహించిన కే ఎల్ ఆర్ కు ఓ నిరుపేద తన గోడు వెళ్లబోసుకున్నాడు. గాడగుట్టి సత్యనారాయణ అనే రైతు పేరు ప్రభుత్వ ఉద్యోగిగా నమోదు అయింది. దీంతో పెన్షన్ నిలిచిపోయింది. గత పాలకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని వాపోయారు.దీంతో స్పందించిన లక్ష్మారెడ్డి వెంటనే అధికారులతో మాట్లాడి పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన ఉద్యోగి స్థానంలో ఫించన్ లబ్ధిదారుడిగా పేరు నమోదు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.

# ఎస్సీ బీ బాయ్స్ హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో గురువారం రాత్రి కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పిల్లలతో వసతి గృహంలో మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నార అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించారు. అక్కడ సిద్ధంగా ఉన్న భోజనాన్ని వండిన వంటకాలను కలెక్టర్ పరిశీలించారు. వండిన ఆహారాన్ని మెస్ కమిటీ తిన్న తరువాత నె విద్యార్థులకు పెట్టాలన్నారు. నంతరం స్టోర్ రూమును పరిశీలించి స్టాక్ రిజిస్టర్ ప్రకారం స్టోర్ లో ఉన్న వస్తువులను పరిశీలించారు. తరువాత జిల్లాలోని తాసిల్దార్లు 23 మంది అందించిన రగ్గులను కలెక్టర్ చేతి మీదిగా 90 మంది విద్యార్థులకు ప్రభుత్వ ఎస్ సీ డీ డీ బాయ్స్ హాస్టల్, ఎ2, బి2 వసతి గృహాలలో కూడా చలి రగ్గులను అందజేశారు. అంతేకాకుండా జిల్లాలో ఉన్న వసతి గృహాలకు అవసరమైన వారికి రగ్గులు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని ఈరోజు 200 రంగులను విద్యార్థులకు అందజేయడం జరిగిందని మిగతా వసతి గృహాలకు కూడా రగ్గులను అందజేస్తామని తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ,ఏవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, డీఎస్సీడీవో లత, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, ఈ సెక్షన్ సూపర్డెంట్ సాయి గౌడ్, ఆత్మకూరు తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారి ఉప్పలయ్య, ఏఎస్డబ్ల్యూ ఇందిరా, హాస్టల్ సిబ్బంది రేణుక, కృష్ణ అధికారులకు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో ప్రతి రోజు ఆహారాన్ని పరిశీలించాలి

- మెనూ ప్రకారం ఆహారం అందించాలి
- సంక్షేమ భవనాల మైనర్ రిపేర్స్ వెంటనే పూర్తి చేయాలి
- హాస్టల్స్‌లో అందరు క్రమశిక్షణతో మెలగాలి
- కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్




**విశ్వంభర, సూర్యాపేట:** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నందు విద్యార్థుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఈ రోజు ఐడీఓసీ సమావేశ మందిరం నందు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఫ్రీ పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలోకలెక్టర్ తేజస్ మాట్లాడుతూ వసతి గృహాల సంక్షేమ అధికారులు స్థానికంగా ఉంటూ ప్రతి రోజు హాస్టల్స్ ను పరిశుభ్రంగా ఉంచాలని , విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, త్రాగునీరు ఫిల్టర్ చేసి అందించాలని, మిషన్ భగీరథ నీరు వచ్చే హాస్టల్స్ నందు లీకేజీ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ భవనాలలో ఉన్న హాస్టల్స్ నందు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే రిపైర్స్ చేయించాలని, అలాగే ప్రైవేటు భవనాల్లో రిపేర్స్ ఉంటే యజమానితో చెప్పి చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు భోజనాలు, టిఫిన్స్ తయారు చేయు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట తయారు చేసే మహిళలు చేతులను, వంట పాత్రలను శుభ్రంగా డిటర్జెంట్ తో కడగాలని, బియ్యం లో పురుగులు లేకుండా చూసుకోవాలని వంటలలో వాడు సరుకులు గడువు తేదిని పరిశీలించి వాడాలని, వంటలకు ఉపయోగించు నీరు బయటకు వెళ్లే విధంగా చూసుకోవాలని, ఆహారాన్ని తయారు చేశాక ఫుడ్ కమిటీ వారు క్వాలిటీ, మెనూ ప్రకారం ఉన్నదా లేదా అని రుచి చూసి చూడాలని కలక్టర్ అధికారులను ఆదేశించారు. హాస్టల్ గదుల కిటికీల తలుపులు మంచిగా ఉండాలని వాటికి మెస్సు జాలీలు అమర్చుకోవాలని, ఎలక్ట్రికల్ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలక్టర్ తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చందుపట్ల వార్డెన్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ నందు ర్యాగింగ్ సమస్య లేకుండా చూసుకోవాలని, ప్రతి హాస్టల్ నందు ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్స్ నందు మైనర్ రిపేర్లు నిమిత్తము ఒక లక్ష రూపాయలు కేటాయించు చున్నానని, వెంటనే రిపేర్లు చేయించుకోవాలని హాస్టల్ వార్డెన్ లను ఆదేశించారు. మిగతా హాస్టల్స్ అనగా ఎస్సీ ఎస్టీ సొంత భవనాలకు బడ్జెట్ కేటాయింపులు జరిగిన వాటికి రిపేర్లు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు లత, శంకర్, అనసూర్య జిల్లాలోని ఫ్రీ, పోస్ట్ మెట్రిక్యులేషన్ హాస్టల్స్ సంక్షేమ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సేవాభారతి సర్టిఫికేట్ల ప్రదానం




**విశ్వంభర, సికింద్రాబాద్:** సేవాభారతి ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నర్సింగ్ అసిస్టెంట్ (జనరల్ డ్యూటీ అసిస్టెంట్) పూర్తిచేసుకున్న విద్యార్థినులకు గురువారం సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. విద్య, వైద్యం, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, సామాజిక మార్పు కోసం పనిచేస్తున్న సేవాభారతి సంస్థ జాతీయ నైపుణ్యాభివృద్ధి కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరిగింది. పేద, వెనకబడిన తరగతులకు చెందిన 72 మంది ఈ శిక్షణను విజయవంతంగా పూర్తిచేశారు. వీరిలో 16,17, 18 బ్యాచ్‌లకు చెందిన వారికోసం గురువారం గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించి సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. పారిశ్రామిక వేత అమిత్ దూదువాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యదర్శి అన్నదానం సుబ్రమణ్యం ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు, బోయిన్ పల్లి భాగ్ సంఘచాలక్ సాంబమూర్తి, సేవా భారతి ప్రాంత సంఘటన మంత్రి వాసు , ప్రాంత సేవా ప్రముఖ్ శివ శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందిన విద్యార్థినులను అభినందించారు.

## రైతు సభలను జయప్రదం చేయండి

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్



**విశ్వంభర, ఆమనగల్లు:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రైతు సదస్సులో భాగంగా ఈ నెల 30 న రైతులకు వ్యవసాయ ఎగ్జిబిషన్ జరుగనున్నది. ఆధునిక పద్ధతులు, యాంత్రికరణ అక్కడ నిర్వహించే స్టాల్స్ ను చూసి వివిధ రకాలైన ఆధునిక యంత్రాలపై అవగాహన నిర్వహించబడుతుంది. కావున మన జిల్లా నుండి రైతులు ఈ రైతు సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమనగల్లు మార్కెట్ డైరెక్టర్ అజీమ్ పేర్కొన్నారు. అదేవిదంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్నగర్లో జరిగే బహిరంగ సభ కు రంగారెడ్డి జిల్లా నుండి రైతులు, కాంగ్రెస్ కిసాన్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమనగలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ కోరారు

## రౌడీషీటర్లతో మెట్‌పల్లి డి.ఎస్.పి కార్యక్రమం



**విశ్వంబర, మెట్‌పల్లి:** జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్ పల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ల ఆవరణలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్ పల్లి డి.ఎస్.పి రాములు ఆధ్వర్యంలో రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాలంలో జరుగుతున్న నేరాలు ఘోరాల పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్ల ను ఉద్దేశించి అసాంఘిక కార్యకలాపాలు చేయకూడదని చట్ట విరుద్ధ పనులు చేయకూడదని సత్ప్రవర్తన కలిగి ఉండాలని తెలిపారు. ఎవరైనా ప్రజావ్యతిరేక సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా వారి యొక్క ప్రస్తుత వివరాలను సేకరించి వారిపై నిఘా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు డీఎస్పీ సూచించారు.

## దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**విశ్వంభర, జగిత్యాల:** నవంబర్ 29న నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరారు. జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు తోపాటు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాజీ జడ్పీ ఛైర్మన్ దావ వసంత డీసీఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, లోకబాపురెడ్డి, జగిత్యాల జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు



**విశ్వంభర, చారకొండ:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 29న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారని తెలిపారు. కావున జిల్లా మరియు అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కోరారు.

## వధువు వివాహానికి పుస్తే మెట్టెలు



**విశ్వంభర, ఫరూక్ నగర్:** నిరుపేద కుటుంబానికి చెందిన రమాదేవి యువతి వివాహానికి గురువారం గ్రామ మాజీ సర్పంచ్ పద్మ నరేందర్ రెడ్డి పెళ్లి కానుకగా దాదాపుగా 25 వేల విలువ గల పూస్తే మెట్టెలు అందజేశారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని కాంసాన్ పల్లి గ్రామానికి చెందిన గూడెం వెంకటయ్య కూమార్తె రమాదేవి పెళ్లికి గ్రామ మాజీ సర్పంచ్ పద్మ నరేందర్ రెడ్డి హాజరై నూతన వదువు రమాదేవి కి ఆశీర్వదించారు. గ్రామంలో ఏ ఇంట ఆడ బిడ్డ పెళ్లి జరిగిన గ్రామ మాజీ సర్పంచ్ పెద్ద మనుస్సుతో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తన ఉదారతను చాటుతుంది. ఇప్పటి వరకు అనేక మందికి పెళ్లికానుకను అందజేసి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మాజీ సర్పంచ్ మంచి మనస్సుకు గ్రామ స్థులు, మండల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామమాజీ వార్డ్ మెంబర్ గొల్ల వెంకటయ్య గూడెం అంజయ్య, మాల అంజయ్య, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు వాసవి క్లబ్ సేవలు అనన్య సామాన్యం

- 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణి
- వాసవి క్లబ్ అంతర్జాతీయ కోశాధికారి శిద్ధా వేంకట సూర్యప్రకాష్ రావు



**విశ్వంభర, ఒంగోలు:** వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సేవా సంస్థ విశ్వవ్యాప్తంగా అనేక దేశాల్లో క్లబ్ శాఖలను విస్తరింపజేసి సామాజిక సేవలు నిర్వహిస్తున్నాయని భారత దేశంలో ఏడు రాష్ట్రాల్లో భారీగా తమ శాఖలను విస్తరించి లక్ష మంది సభ్యులు గల వేయి క్లబ్బుల ద్వారా సామాజిక సేవలను నిర్వహిస్తున్నామని ఒక్క రోజులోనే కోటి సీట్ బాల్స్ తయారుచేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించామని వాసవి క్లబ్ అంతర్జాతీయ కోశాధికారి శిద్ధా వేంకట సూర్యప్రకాష్ రావు తెలిపారు. వాసవి క్లబ్ ఒంగోలు అధ్యక్షులు నల్లమల్లి బద్రీ నారాయణ అధ్యక్షతన స్థానిక పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్స్ అందించే బృహత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శిద్ధా వేంకట సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... వాసవి క్లబ్స్ ద్వారా అనేకానేకమైన సేవా కార్యక్రమాలు జరుపుతున్నామని, జూన్ జూలై మాసంలో జరిపిన సూర్యాస్తమ సేవలు డాన్ టు డస్క్ కార్యక్రమంలో ఏడు కోట్ల రూపాయలకు పైగా సేవా కార్యక్రమాలతో పాటు పర్మినెంట్ ప్రాజెక్టులను, సెప్టెంబర్ మాసంలోని వాసవి వారోత్సవాల్లో భాగంగా ఏడు రోజులు పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సత్కరించడమే కాకుండా సేవా కార్యక్రమాలు స్థానిక క్లబ్ సభ్యులు నిర్వహించారని, నిరంతరం జరిగే వాసవి క్లబ్ సేవలు ప్రవహించే నదిలాగా కొనసాగుతున్నాయని, ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఒంగోలు అధ్యక్షులు నల్లమల్లి బద్రీ నారాయణ కార్యదర్శి పి నందకుమార్ కోశాధికారి గుర్రం సునిల్ కుమార్ మరియు క్లబ్ సభ్యులను దాతలను అభినందించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు తమ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించమని అడిగిన నేపథ్యంలో నవంబర్ 24వ తేదీ వీసీఐ ఇంటర్నేషనల్ ట్రెజరర్ శిద్ధా సూర్యప్రకాష్ రావు, జయశ్రీ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలోని 120 మంది పదవ తరగతి విద్యార్థినులకు ఏడు సబ్జెక్టులకు సంబంధించిన మెటీరియల్ మరియు విద్యాసామగ్రిని దాతల సహకారంతో అందిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు నల్లమల్లి బద్రీనారాయణ తమ అధ్యక్షోపన్యాసంలో తెలిపారు. వాసవి క్లబ్స్ తమ సేవలను ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో నిర్వహించడం మరియు విద్యార్థులను ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన దాతలను సత్కరించి దాతల చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గార్లపాటి బ్రహ్మానందం, దర్శి మనోహర్ చంద్రశేఖర్, పబ్బిశెట్టి వినోద్ కుమార్, పబ్బిశెట్టి గోవర్ధన్, నేరెళ్ల శ్రీనివాసరావు, మద్దు అరవింద లక్ష్మి, చీదెళ్ల వెంకటప్రసాద్, భూమా శ్రీనివాసులు, రాధా రమణ గుప్తా జంధ్యం, గుర్రం కృష్ణ, పొట్టి వీర రాఘవరావు, అమరా సతీష్, క్వాలిటీ ప్రొవిజన్స్ శివ, డి. రాఘవరావు, కొప్పురావూరి సింహ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి

### మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపాల్




విశ్వంభర నవంబర్ 27 సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు పటాన్ చేరు ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు 16 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్న, కాంట్రాక్టర్ల ప్రమేయంతో కేవలం 11,000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పట్టించుకోవాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అందుకోసం 2025 మార్చిలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వీరికి వచ్చే వేతనాలు మూడు నాలుగు నెలలకు ఒకసారి వస్తున్నాయని కాంట్రాక్టర్ల చర్యల వలన కార్మికుల కుటుంబాలు అప్పులు చేస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి నెల 10వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెప్తున్నాయిగాని ఎక్కడ కూడా పాటించడం లేదని అన్నారు. ఆసుపత్రులు నిర్వహణలో భాగంగా పనిచేస్తున్న కార్మికులకు జీతాలు పెంచకుండా ఏ రకంగా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. అందుకోసం హాస్పిటల్‌లో అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం తగిన బడ్జెట్ కేటాయించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ ఇతర చట్టపరమైన సౌకర్యాలు సాధన కోసం భవిష్యత్తులో జరిగే అన్ని ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, హాస్పిటల్ వర్కర్లు స్వామి, రవి, గోపాల్, ఇతర వర్కర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్




**విశ్వంభర, మెట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలో ఒక మహాలక్ష్మి పథకం తప్ప మిగిలిన మిగిలిన ఐదు పథకాలు అమలుకు నోచుకోలేదు. ఈ సంధర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతూ పలు అంశాలను లేవనెత్తారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని ఎన్నికల సమయంలో తెరిపిస్తామని మాట ఇచ్చారు. కానీ ఇంతవరకు దాని ఊసే లేదు. రైతు భరోసా ఇప్పటివరకు అమలు లేదు. రైతు బీమా కూడా ఇప్పటివరకు అమలు లేదు. ప్రతి మహిళకు రూ. 2,500లు చేయూత పథకం కూడా అమలుకు నోచుకోలేదు. కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా అదనంగా ఇస్తామన్న తులం బంగారం ఇంతవరకు ఇవ్వడం లేదు. నిరుద్యోగ యువత కు భృతి రూ. 3016 లు ఇవ్వడం లేదు. ఉన్నత చదువులు చదివే విద్యార్థినిలకు స్కూటీ, ల్యాప్ టాప్ పథకం కూడా ఇప్పటివరకు అమలు చేయడం లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ లేదు, స్కాలర్ షిప్ లు లేవు. ఆసరా మరియు వృద్ధాప్య పెన్షన్లు పెంచి ఇస్తామన్న 4,000 రూపాయలు ఇంతవరకు నోచుకోలేదు. హామీలు హాంఫట్ అయినయ్, గ్యారంటీలు గాయబైనవి, లా అండ్ ఆర్డర్ అదుపు తప్పింది, అరాచక శక్తులు విజృంభిస్తున్నాయ్, విద్యావ్యవస్థ అధ్వాన్నమైంది, గురుకులాలు గోసపడుతున్నాయి. అర్రోగ్య శాఖ పడకేసింది. దవాఖానాలకు నిధుల కొరత వచ్చింది. పైన పేర్కొన్న సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ, మెట్ పల్లి శాఖ డిమాండ్ చేస్తున్నది. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేంధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సుంకేట విజయ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, కార్యవర్గ సభ్యులు రమేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల వినతి**

**విశ్వంభర, సికింద్రబాద్ :** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ నూతనంగా జీహెచ్ఎంసీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ఇలం బర్తికి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. సర్వే ఆఫ్ ఇండియా చౌరస్తాలో పాద చరులకి రోడ్డు క్రాసింగ్‌కి చాలా ఇబ్బందికరంగా మారిందని సర్వే ఆఫ్ ఇండియా సిగ్నల్ పాయింట్ వద్ద ఫుటోవర్ బ్రిడ్జిని ఏర్పాటు, చిల్కానగర్ చౌరస్తా నుంచి కావేరి నగర్ కల్వర్టు వరకు ఎస్ఎన్‌డీపీ ద్వారా ట్రంక్ లైన్లు ఏర్పాటు, డివిజన్‌లో ఎక్కువ శాతం పేద ప్రజలు నివసించే ప్రాంతం కాబట్టి డివిజన్లో ఒక మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్‌ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన జీహెచ్ఎంసీ కమిషనర్ పనులకు వీలైనంత త్వరలో నిధులు మంజూరుచేస్తానని హామీ ఇచ్చారు.



## గ్రంధాలయ సంస్థ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కుడా చైర్మన్



**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ నూతన చైర్మన్ గా నియమితులైన మొహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా హనుమకొండ కు చెందిన మొహమ్మద్ అజీజ్ ఖాన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగింది. అజీజ్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల పురోభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమితులైన అజీజ్ ఖాన్ కి శాలువలతో సన్మానించిన అనంతరం కుడా చైర్మన్ మాట్లాడుతూ అందరికీ ఉపయోగపడేలా గ్రంథాలయాలు ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం అని, గ్రంథాలయాలలో పోటీ పరీక్షల కు సిద్ధం అయ్యే వారికి అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు.

## రైతులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

### రాష్ట్ర సేవాలాల్ సేన కార్యదర్శి లక్పతి నాయక్



**విశ్వంభర, కడ్తాల్:** రైతులకు అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాష్ట్ర సేవాలాల్ సేన కార్యదర్శి జరుపుల లక్పతి నాయక్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన ఆమనగల్లు మార్కెట్ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి డైరెక్టర్ నరేష్ నాయకులను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు. వారు ఎల్లవేళలా రైతుల అభివృద్ధికి కృషిచేసి రైతుల సమస్యలను తీర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు హన్మ నాయక్, భీముడు నాయక్, లక్ష్మీ నాయక్, లాయక్ అలీ, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా లక్ష్మణ్ నాయక్

### నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్



**విశ్వంభర, షాద్ నగర్:** లంబాడ హక్కుల పోరాట సమితి తాలూకా అధ్యక్షులుగా లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. షాద్ నగర్ తాలూకా లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం షాద్ నగర్ లో సమావేశమై నియోజవర్గ స్థాయి పూర్తి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తూరు మండల మల్లాపూర్ తాండ కు చెందిన పాత్లావత్ లక్ష్మణ్ నాయక్ ను షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాపై నమ్మకంతో తాలూకా అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నుకున్న నాయకులందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో తంబాడాల హక్కుల సాధనకై పోరాటం చేస్తాననిఅన్నారు. అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌పై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన ఐపీఎస్ అధికారుల సంఘం

**విశ్వంభర, హైదరాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌పై బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం ఖండించింది. నిరాధార ఆరోపణలు చెడు ప్రభావం చూపుతాయని పేర్కొంది. ఈ తరహా వ్యాఖ్యలు బాధ్యతారహితం.. ప్రజాస్వామ్యానికి హానికరమని ఆక్షేపించింది. కలెక్టర్‌కు అండగా ఉంటామని తెలిపింది. సిరిసిల్లలో ఇటీవల నిర్వహించిన బీఆర్‌టస్ సమావేశంలో కలెక్టర్‌ను ఉద్దేశించి కేటీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు.

## గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి

**విశ్వంభర, డోర్నకల్ :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని యాదవ్ నగర్‌కు చెందిన ఆర్మీ జవాన్ కొదిరిపాక సతీశ్(34) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సతీశ్ తండ్రి కనకయ్య చిన్నతనంలో మృతి చెందగా, తల్లి ఎల్లాబాయి అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నది. సతీశ్ డోర్నకల్‌లో 10వ తరగతి వరకు, ఖమ్మంలో పైచదువులు చదివాడు. ఆర్మీలో ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివి 2011లో ఎంపికయ్యాడు. నాలుగేళ్ల క్రితం నర్సంపేటకు చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. కలకత్తా ఆర్మీ బేస్ క్యాంపులో ఉద్యోగం చేస్తూ మంగళవారం గుండెపోటు రావడంతో పశ్చిమబెంగాల్ బాగ్ దోగారా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. సతీశ్ మృతితో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు. ఆయన మృతదేహం 29వ తేదీ సాయంత్రం రానున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

**DOCUMENT MISSING**

I, MADUPU RAMESH S/O.LATE.M.BRAHMA CHARY, aged about 44 years, Occ: Business, R/o. Plot No.8, Sri Shesha Sai Residency, Flat No.G2, Santhoshima Nagar Colony, Safilguda, Neredmet, R.K. Puram Post, Secunderabad-500056, do hereby solemnly oath and affirmation states as under:- I, Submit that I have lost registered link Doct. No.982/1979, Date: 24/09/ 1979, at SRO, Hayath Nagar, Ranga Reddy District, while travelling by Bike from Santhoshima Nagar Colony to Malkajgiri, I have lost my carry bog which I have carry above mentioned registered original link document, I am unable to trace it and it is lost beyond recovery.

Ramesh 8125666655

## కేరళలో గ్రాండ్ వెల్‌కమ్ మరిచిపోలేను : అల్లు అర్జున్

పుష్ప 2 ది రూల్ ఇప్పుడు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రమిది. ప్రపంచ స్థాయి నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో అత్యున్నతంగా హై బడ్జెట్‌తో నిర్మించారు. డిసెంబరు 5న చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ చిత్ర ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఇటీవల బీహార్‌లోని పాట్నాలో జరిగిన పుష్ప 2 ట్రైలర్ లాంచ్ వేడుక ఇండియా మొత్తం హాట్‌టాపిక్‌గా నిలిచింది. చెన్నయ్‌లో జరిగిన వైల్డ్ ఫైర్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్‌గా నిలిచింది. ఐకాన్ స్టార్ ఎక్కడికి వెళితే అక్కడ ఆయన అభిమానులు గ్రాండ్ వెల్‌కమ్ పలుకుతున్నారు. తాజగా ఈ చిత్రం మరో గ్రాండ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా నిర్వహించారు. కేరళలో మల్లు అర్జున్‌గా అత్యధిక అభిమానులు ఉన్న తెలుగు హీరోగా పేరున్న అల్లు అర్జున్‌కు అక్కడ అశేష జనాదరణ లభించింది. ఈ వేడుకలో ఐకాన్‌స్టార్ అభిమానులు ఎంతో సందడిగా కనిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'థ్యాంక్యూ కేరళ. మీరిచ్చిన ఈ గ్రాండ్ వెలకమ్ జీవితంలో మరిచిపోలేనిది. 20 ఏండ్ల నుంచి మీరు నాపై ప్రేమ చూపిస్తున్నారు. ఈ చిత్రంలో మలయాళ గొప్ప నటుడు ఫహాద్ ఫాజిల్ నటన చూసి మీరంతా గర్వపడతారు. సుకుమార్ నా కెరీర్‌లో ఆర్యను ఇచ్చాడు. ఆర్య చిత్రంతోనే నా మార్కెట్ కేరళలో స్టార్ట్ అయ్యింది. దర్శకుడు సుకుమార్ వల్లే నేను మీకు దగ్గరయ్యాను. ఈ సినిమాలో మలయాళ లిరిక్స్‌తో ఓ సాంగ్‌ను చేశాం. అన్నిభాషల్లో మలయాళం లిరిక్స్ ఉంటాయి. ఇది మలయాళ ప్రేక్షకులకు ఈ రూపంలో ప్రేమ చూపిస్తున్నాను. డిసెంబరు 5న పదకొండు వేలకు పైగా థియేటర్‌లో విడుదలవుతోంది.. పుష్ప పాత్రలో పుష్ప 1లో డ్యాన్సులు చేయడం కుదరలేదు. ఈ పాటలో నా డ్యాన్స్ వింటేజ్ బన్నీని చూస్తారు. ఆరు లాంగ్వేజ్‌ల్లో ఈ పాట మలయాళంలోనే హుక్ లైన్ ఉంటుందని అన్నారు. అల్లు అర్జున్ స్పీచ్‌కు ముందుగా మలయాళంలో మాట్లాడి అభిమానులను హుషారెత్తించారు.





### తుది దశకు చేరిన

# హరి హర వీరమల్లు

ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన, మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇటీవల చిత్ర బృందం, హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరించింది. పవన్ కళ్యాణ్‌తోపాటు 400 నుంచి 500 మంది పాల్గొన్న ఈ భారీ యుద్ధ సన్నివేశం కోసం యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్‌ని ప్రత్యేకంగా నియమించారు. ఈ యుద్ధ సన్నివేశం అద్భుతంగా రావడంతో చిత్ర బృందం ఎంతో సంతోషంగా ఉంది.

'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' చిత్రానికి సంబంధించి తాజాగా నిర్మాతలు కీలక విషయాన్ని పంచుకున్నారు. సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ వారాంతంలో విజయవాడలో ఆఖరి షెడ్యూల్ ప్రారంభం కానుంది.

ఈ షెడ్యూల్‌లో అత్యంత కీలకమైన భారీ సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారు. ఈ సన్నివేశాల చిత్రీకరణలో పవన్ కళ్యాణ్ తో పాటు, 200 మంది ఆర్టిస్టులు పాల్గొనబోతున్నారు. ఈ షెడ్యూల్‌తో 'హరి హర వీర మల్లు' చిత్రీకరణ మొత్తం పూర్తి కానుంది.

ప్రముఖ బాలీవుడ్ నటుడు, యానిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు. లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

పవన్ కళ్యాణ్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని, యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. అద్భుతమైన టీజర్‌ని అందించడంతో పాటు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఆనందించేలా ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లు ఇస్తూ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడటంలో జ్యోతి కృష్ణ కీలక పాత్ర పోషించారు.

మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రముఖ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు.

ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2025, మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.

## శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ టీజర్ విడుదల

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. ఈ క్రైమ్ థ్రిల్లర్‌కి రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు. ప్రమోషనల్ మెటీరియల్ ఇప్పటికే పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. మేకర్స్ ఈరోజు టీజర్ లాంచ్ చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆత్మాహుతి దాడికి సంబంధించిన బ్రేకింగ్ న్యూస్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. ఒక పోలీసు అధికారి తనకి క్రెడిట్ వచ్చేలా ఓ క్రిమినల్ కేసును ఛేదించడానికి ఒక తెలివైన డిటెక్టివ్‌ని సాయం కోరుతూ ఆ పనిని శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్‌కి అప్పగిస్తాడు.

టీజర్ మూవీ ప్రిమైజ్‌ని ఆసక్తికరంగా పరిచయం చేస్తోంది. వెన్నెల కిషోర్ లీడ్ రోల్ హ్యూమర్, ఇంటెలిజెంట్ బ్లెండ్‌తో ఆకట్టుకుంది. కేసులను పరిష్కరించడంలో అతని యూనిక్ స్టయిల్‌ని ప్రజెంట్ చేస్తోంది. రైటర్ మోహన్ ఎంగేజింగ్ కథను రూపొందించారు, అతని డైరెక్షన్ కట్టిపడేసింది. మల్లికార్జున్ ఎన్ సినిమాటోగ్రఫీ కథనానికి డెప్త్ ని జోడించగా, సునీల్ కశ్యప్ స్కోర్ సినిమా జోరును పెంచింది. ఎడిటింగ్ అవినాష్ గుర్లింక్. రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. సురేష్ బిమ్‌గాని ఆర్ట్ డైరెక్టర్. రాజేష్ రామ్ బాల్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్ చాలా క్యూరియాసిటీ పెంచింది. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయం సాధించిన వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేయడంతో అంచనాలు మరింతగా పెరిగాయి.

దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ.. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ టైటిల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. చంటబ్బాయి గారి తాలూకా అనే ట్యాగ్ పెట్టడం చాలా ఆసక్తికరంగా ఉంది. ఇలాంటి ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్ తెలుగులో చాలా తక్కువగా వస్తుంటాయి. మంచి డిస్ట్రిబ్యూటర్స్ ఉంటేనే ఇలాంటి మంచి సినిమాలు ప్రేక్షకులు ముందుకు వెళ్తాయి. వంశికి గుడ్ లక్. రైటర్ మోహన్ చాలా మంది లెజెండరీస్ దగ్గర వర్క్ చేశారు. తప్పకుండా ఈ సినిమాతో ఆయనకు మంచి సక్సెస్ వస్తుంది.

నటీనటులు: వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయా గౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయి ఇద్రీమా నాగరాజు, ఎంవీఎన్ కశ్యప్.




## బచ్చల మల్లి ప్రేక్షకుల మనసులో నిలిచిపోతుంది : అల్లరి నరేష్

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'లో కంప్లీట్ మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. గురువారం ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. నరేష్ మాస్ లుక్, అతని పెర్ఫార్మెన్స్ కంప్లీట్ చేస్తూ ఈ మాస్ క్యారెక్టర్‌కి డెప్త్ తీసుకొచ్చింది. అతని ప్రయాణంలో అమృత అయ్యర్ కీలక పాత్ర పోషిస్తుండగా, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష కూడా ఉన్నారు.

రిచర్డ్ ఎమ్ నాథన్ సినిమాటోగ్రఫీ, విశాల్ చంద్రశేఖర్ పవర్ ఫుల్ స్కోర్ టీజర్‌ని మరింత ఎలివేట్ చేశాయి. హాస్య మూవీస్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. ఎడిటింగ్ ఛోటా కే ప్రసాద్.

సుబ్బు మంగదేవి కథ, సంభాషణలు రాశారు,విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, అడిషినల్ స్క్రీన్‌ప్లేకి విశ్వనేత్ర సహకారం అందించారు. ఈ చిత్రం డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. డైరెక్టర్ సుబ్బు మూడేళ్లు ఈ సినిమాతో జర్నీ చేశారు. ఆయన కథ ఎంత అద్భుతంగా చెప్పారో అంతకంటే అద్భుతంగా సినిమా తీశారు అన్నారు. ఈ సినిమాలో సాంగ్స్ చాలా స్పెషల్ గా ఉండబోతున్నాయి. విశాల్ అండ్ డైరెక్టర్ సుబ్బు దాదాపు 6 నెలలు కూర్చుని ఈ సినిమా కోసం పాటల్ని సిద్ధం చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు ప్రతి ఆర్టిస్టు టెక్నీషియన్ గురించి మాట్లాడతారు అని అన్నారు. బచ్చల మల్లి.. గమ్యం, నాందిలా ప్రేక్షకుల మనసులో నిలిచిపోతుందన్నారు.

డైరెక్టర్ సుబ్బు మంగదేవి మాట్లాడుతూ.. మధు ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా సక్సెస్ లో సగం క్రెడిట్ ఆయనకి దక్కుతుంది. కరోనా సమయంలో హాస్పిటల్లో ఉన్న మా అమ్మగారిని చూడ్డానికి సరైన సమయంలో వెళ్లలేకపోయాను. నేను వెళ్లేటప్పుడు అదే చివరి చూపు అయింది. అప్పుడు నాకు అర్థమైంది జీవితంలో ఏ విషయాన్ని కూడా టేక్ ఇట్ ఫర్ గ్రాంటెడ్‌గా తీసుకోకూడదు. లైఫ్ లో వెనక్కి వెళ్లి సరిదిద్దుకోలేని తప్పు చేయకూడదు కదా అనిపించింది. అది నాకు చాలా బలంగా తాకింది. ఇలాంటి పాయింట్ మీద ఒక కథ చెప్పాలనిపించింది. ప్రతి ఒక్కరూ ఏదో మూమెంట్లో ఒక తప్పు చేస్తారు. అలాంటి ఒక పాయింట్ ని జెన్యూన్ గా చెప్పాలనిపించింది. ఈ పాయింట్ చెప్పడానికి, ఈ సినిమా తీయడానికి నాకు మొదట ఎంకరేజ్ చేసింది నరేష్. ఆయన లేకపోతే బచ్చలమల్లి అనే క్యారెక్టర్ లేదు. నరేష్, అమృత బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ.. డిసెంబర్ 20న వస్తున్నాం, కొడుతున్నాం, రాసి పెట్టుకోండి ఈ సినిమా కథ విన్నప్పుడు కళ్ళలో నీళ్ళు వచ్చాయి. చాలా ఇష్టపడి ప్రేమించి చేసిన సినిమా ఇది అని అన్నారు.

## నారావారి పల్లెలో రామ్మూర్తినాయుడి కర్మక్రియలు..

### హాజరైన సీఎం చంద్రబాబు



**చంద్రగిరి** : నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియలు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి చంద్రబాబు, నారా లోకేశ్, కుటుంబసభ్యులు, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. రామ్మూర్తినాయుడు కుమారుడు, సినీ నటుడు నారా రోహిత్ కర్మక్రియలను నిర్వహించారు.

ఈ నెల 16వ తేదీన రామ్మూర్తినాయుడు మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన... హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుకు గురయ్యారు. దీంతో, ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి కన్నుమూశారు.

## అణు జలాంతర్గామి నుంచి క్షిపణి పరీక్ష



*** విశాఖ తీరంలో నిర్వహించినట్లు వెల్లడి**

*** అరిఘాత్ నుంచి కే4 క్షిపణిని పరీక్షించడం ఇదే తొలిసారి**


**ఢిల్లీ:** భారత్‌కు చెందిన వ్యూహాత్మక అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ ద్వారా కే4 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష జరిగింది. విశాఖ తీరంలో భారత నౌకాదళం దీనిని నిర్వహించిందని రక్షణరంగ అధికారులు తెలిపారు. అరిఘాత్ నుంచి కే4 క్షిపణిని పరీక్షించడం ఇదే తొలిసారి. 3,500 కి.మీ. దూరంలోని లక్ష్యాలను ఛేదించేలా మంగళవారం నిర్వహించిన ఈ ప్రయోగం ఫలితాలను ప్రస్తుతం విశ్లేషిస్తున్నారు. ఐఎన్ఎస్ అరిఘాత్‌ను రెండు నెలల క్రితమే రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ జాతికి అంకితం చేశారు. ఐఎన్ఎస్ అరిహంత్ మాదిరిగానే అరిఘాత్ నిర్మాణాన్ని కూడా తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకల స్థావరం విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డులోని 'షిప్ బిల్డింగ్ సెంటర్'లో 2011 డిసెంబరులో చేపట్టారు. తొలిదశ నిర్మాణం తర్వాత 2017 నవంబరు 19న జలప్రవేశం చేయించారు. అనంతరం అంతర్గత విభాగాల పరికరాల బిగింపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రాడార్ వ్యవస్థ, ఆయుధ సంపత్తిని సమకూర్చడం వంటి కీలక పనులన్నింటినీ పూర్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించగల అణు జలాంతర్గాములు కలిగిఉన్న దేశాల్లో భారత్ ఆరోది. ఇండియా కంటే ముందు అమెరికా, రష్యా, యూకే, ఫ్రాన్స్, చైనా ఉన్నాయి. ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే కె15, కె4 క్షిపణులను కూడా భారత్ అభివృద్ధి చేసింది. చైనాను దృష్టిలోఉంచుకొని 3500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించేలా వాటిని రూపొందించింది.

## మహారాష్ట్ర సీఎం ఎవరో!

**దిల్లీ:** మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ పరిణామాల నడుమే రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ శిందే గురువారం రాత్రి కేంద్ర మంత్రి అమిత్ షా తో సమావేశమయ్యారు. సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా షా నివాసానికి చేరుకున్నారు. మరోవైపు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్‌లు కూడా రాత్రి పది గంటల సమయంలో హోంమంత్రి ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఏర్పాటు విషయంలో మహాయుతి పక్షాల మధ్య భేటీ జరగనుంది. భేటీ అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ఏర్పాటుపై ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు తాను అడ్డు కాబోనని.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో మహారాష్ట్ర సీఎం పగ్గాలు భాజపాకే దక్కుతాయని, దేవేంద్ర ఫడ్నవీస్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు డిప్యూటీ సీఎంలు, కేబినెట్ బెర్తులపై స్పష్టత రానుంది.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం




**విశాఖపట్నం :** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కొనసాగుతోంది. గురువారం ఉదయంలోగా తుపానుగా రూపాంతరం చెందే అవకాశముందని భారత వాతావరణశాఖ పేర్కొంది. తర్వాత రెండు రోజుల్లో ఉత్తరవాయవ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరాన్ని తాకి, తమిళనాడులోని కడలూరు జిల్లా పరంగిపేట్టై, చెన్నై మధ్య తీరం దాటుతుందని అంచనా వేస్తోంది. ఈ తుపానుకు సౌదీ అరేబియా సూచించిన 'ఫెన్‌గల్'గా నామకరణం చేయనున్నారు. దీని ప్రభావంతో గురువారం నుంచి శనివారం వరకు కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, రాయలసీమలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేస్తోంది. శుక్రవారం వరకు తుపాను తీవ్రత కొనసాగుతుందని, శనివారం తీవ్ర వాయుగుండంగా బలహీనపడుతుందని పేర్కొంది. రాబోయే మూడు రోజుల్లో కోస్తాంధ్ర తీరంలో గరిష్ఠంగా గంటకు 75 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి జగన్నాథ్‌కుమార్ పేర్కొన్నారు. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు శనివారం వరకు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టులకు ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేశారు.

## చిన్మయ్ కృష్ణదాస్‌ను విడుదలచేయాలి

*** శాంతి భద్రతల పరిరక్షణలో బంగ్లా ప్రభుత్వం విఫలం**

***మాజీ ప్రధాని షేక్ హసీనా**


**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందూ వర్గాలపై, ఇస్కాన్ సాధువులపై జరుగుతోన్న దాడులపై మాజీ ప్రధాని షేక్ హసీనా స్పందించారు. సనాతన వర్గానికి చెందిన ఆధ్యాత్మిక వేత్తను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చిన్మయ్ కృష్ణదాస్ ప్రభు అరెస్టును పరోక్షంగా ప్రస్తావించిన ఆమె.. తాజాగా చిట్టగాంగ్‌లో ఆలయంపై దాడి జరగడంతోపాటు, వివిధ ప్రార్థనా మందిరాలపైనా దాడులు పెరిగాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, శాంతిభద్రతలను రక్షించడంలో తాత్కాలిక ప్రభుత్వం విఫలమైందని హసీనా ఆరోపించారు. మత స్వేచ్ఛతోపాటు అన్ని వర్గాల ప్రజల జీవితాలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న తాజా పరిణామాలపై హసీనా ఆందోళన వ్యక్తం చేసినట్లు అవామీ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

## అధికార మార్పునకు చకచకా అడుగులు..

### ○ శ్వేత సౌధంతో ఒప్పందంపై ట్రంప్ సంతకం

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్.. రెండోసారి ఆ బాధ్యతల స్వీకరణకు వీలుగా అధ్యక్ష భవనం శ్వేతసౌధంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేశారు. తద్వారా ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మొదటిరోజు నుంచే నూతన పరిపాలన యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని.. కొత్త ప్రభుత్వంలో చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఎంపికైన సుజీ వైల్స్ వెల్లడించారు. ఎన్నికైన మంత్రులు.. అధికార మార్పు ప్రక్రియను సవ్యంగా నిర్వహించేందుకు ప్రతి శాఖలో అవసరమైన బృందాల నియామకానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది. ఈ అధికార మార్పు బృందం.. గతంలో మాదిరిగా జనరల్ సర్వీసెస్ అడ్మినిస్ట్రేషన్ (జీఎస్ఏ) సమకూర్చే ప్రభుత్వ భవనాలను, సాంకేతికతను వినియోగించుకోదని, పన్ను చెల్లింపుదారుల డబ్బును ఆదా చేయాలనేదే తమ ఉద్దేశమని వైల్స్ వివరించారు. ఖర్చులకు ప్రైవేటు నిధుల సేకరణ చేపడుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న విషయం తెలిసిందే. మరోవైపు.. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో వివిధ పదవుల్లో కొత్తగా నియమితులైన పలువురు నేతలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. గత రెండు రోజులుగా పలువురు నాయకులు ఈ తరహా బెదిరింపులకు గురైనట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించాయి.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com


కెసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష
పూనుకున్న రోజు సందర్భంగా
దీక్షా దివస్ కార్యక్రమం.
నవంబర్ 29 న
వేదిక :
బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, హుడా కాలనీ రోడ్,
శంషాబాద్, రంగారెడ్డి జిల్లా
మురుకుంట్ల అరవింద్ శర్మ
ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్, మహేశ్వరం నియోజకవర్గం